# నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | మంగళవారం 31-12-2019 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 133 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## జగ్గీ వాసుదేవ్ ప్రసంగాన్ని ట్వీట్ చేసిన మోదీ

హైదరాబాద్, డిసెంబర్ 30: పౌరసత్వ సవరణ చట్టానికి మద్దతుగా భారీ ప్రచారం నిర్వహించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఇండియాసపోర్ట్స్‌సీఏఏ అన్న హ్యాష్‌ట్యాగ్‌తో మోదీ ఓ ట్వీట్ చేశారు. సీఏఏతో ఎవరి పౌరసత్వమూ పోదన్నారు. సీఏఏతో కేవలం వివక్షకు గురైన శరణార్థులకు మాత్రమే పౌరసత్వం కల్పిస్తామన్నారు. నమో యాప్‌లో సీఏఏ గురించి విస్తృతంగా తెలుసుకోవచ్చున్నారు. పౌరసత్వ సవరణ చట్టానికి సపోర్ట్ ఇవ్వాలని ఆయన ప్రజల్ని కోరారు. మరో ట్వీట్‌లో ఆధ్మాత్మిక గురువు జగ్గీ వాసుదేవ్ ప్రసంగ వీడియోను పోస్టు చేశారు. జగ్గీ గురువు తన ప్రసంగంలో చరిత్రాత్మక మార్పులను కండ్లకు కట్టినట్లు చెప్పారని, స్వలాభం కోసం కొందరు చేస్తున్న దుష్ప్రచారాలను ఆయన సరైన రీతిలో వివరించినట్లు మోదీ చెప్పారు. సీఏఏను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా భారీ ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే.

# రాజన్నను దర్శించుకున్న సీఎం కేసీఆర్

**- కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు**

**- మిడ్ మానేరుకు జలహారతి**

కరీంనగర్, డిసెంబర్30(నేటినిజం ప్రతినిధి) : తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోమవారం కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో రాజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన కేసీఆర్ 10. 30 గంటలకు సిరిసిల్ల జిల్లాకు చేరుకున్నారు. తొలుత కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఆయన, చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు అర్చకులు ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు సీఎం కేసీఆర్ ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌నుంచి వేముల వాడకు వెళ్తుండగా.. కరీంనగర్‌లో ఆపి.. మంత్రి ఈటల రాజేందర్ కుటుంబ సభ్యులు, తన కుమార్తె, అల్లుడిని తీసుకొని వెళ్లారు. ఇదిలా ఉంటే సీఎం కేసీఆర్ వెంట మంత్రులు కేటీఆర్, ఈటల




వేములవాడ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో సిఎం కెసిఆర్, మంత్రులు.

11.50 గంటలకు మిడ్ మానేరు డ్యాంను సందర్శించారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన శ్రీరాజరాజేశ్వర(మధ్య మానేరు) జలాశయాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పరిశీలించారు. మానేరు నదిలో కాళేశ్వరం జలాలకు కేసీఆర్ పూజలు నిర్వహించి, తంగళ్లపల్లి వంతెనపై జలహారతి ఇచ్చారు. అక్కడ నుంచి వేములవాడకు చేరుకున్న కేసీఆర్.. రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్దకు చేరుకున్న సీఎం కేసీఆర్ దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా శ్రీరాజరాజేశ్వర స్వామిని సీఎం దర్శించుకుని ప్రత్యేక పూజలు రాజేందర్, రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ఉన్నారు. ఆలయం వద్ద సీఎం కేసీఆర్‌కు మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, గంగుల కమలాకర్, ఈటల రాజేందర్, కొప్పుల ఈశ్వర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు విద్యాసాగర్‌రావు, సుంకె రవిశంకర్, సంజయ్ కుమార్, రసమయి బాలకిషన్, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు నేలకొండ అరుణ, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డితో పాటు పలువురు స్వాగతం పలికారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మిడ్ మానేరు డ్యాంను పూర్తిస్థాయి నీటి మట్టం నింపడం ఇదే తొలిసారి. ఈ జలాశయం కింద 2.35 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంట సాగులోకి రానుంది.

### కొలువు దీరిన..

# మహారాష్ట్ర మంత్రివర్గం

**- కేబినెట్‌లో చోటు దక్కించుకున్న ఆదిత్య ఠాక్రే**

**- ఉపముఖ్యమంత్రిగా అజిత్ పవార్‌కే అవకాశం**

**- కొలువుదీరిన మహారాష్ట్ర మంత్రివర్గం**

**- మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన 35మంది**

ముంబయి, డిసెంబర్30(ఆర్ఎన్ఎ) : మహారాష్ట్రలో పూర్తిస్థాయి మంత్రివర్గం కొలువుదీరింది. ఊహాగానాలను నిజం చేస్తూ ఠాక్రే కుటుంబం నుంచి తొలిసారిగా ఎన్నికల్లో పోటీ చేసిన గెలిచిన ఆదిత్యకు కూడా కేబినెట్‌లో చోటు దక్కింది. దీనికి తోడు ఎన్సీపీ నేత అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ చవాన్ మంత్రిగా ప్రమాణం చేశారు.

వీరితో పాటు శివసేన, ఎన్సీపీ, కాంగ్రెస్‌లకు చెందిన 35మంది సోమవారం మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం మధ్యాహ్నం విధాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ భగత్‌సింగ్ కోష్యారీ కొత్త మంత్రులతో ప్రమాణం చేయించారు. ధనుంజయ్ ముండే, దిలీప్ పాటిల్, విజయ్ వాడెత్తివార్ తదితరులు ప్రమాణం చేసిన వారిలో ఉన్నారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నుంచి 10మంది కేబినెట్ మంత్రులు, నలుగురు సహాయ మంత్రులు వీరిలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి 8 మందికి కేబినెట్ పదవి..



ఇద్దరికి సహాయ మంత్రి పదవి దక్కింది. శివసేన నుంచి ఆరుగురు మంత్రులు, ముగ్గురు సహాయ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కేఎస్పీ పార్టీకి చెందిన ఎమ్మెల్యేను కేబినెట్ మంత్రిగా, ఒక స్వతంత్ర ఎమ్మెల్యేను సహాయమంత్రిగా తీసుకున్నారు. వీరు ప్రమాణ స్వీకారం చేశారు. ఇదిలాఉంటే ఎన్నో దశాబ్దాలుగా మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఠాక్రే కుటుంబం నుంచి తొలిసారిగా ఓ వ్యక్తి ప్రత్యక్ష ఎన్నికల్లో బరిలోకి దిగి విజయ ఢంకా మోగించారు. ఆయనే సీఎం ఉద్ధవ్ ఠాక్రే కుమారుడు ఆదిత్య. అసెంబ్లీ ఎన్నికల్లో వర్లీ నుంచి గెలిచిన ఆయన శాసనసభలోకి అడుగుపెట్టారు. అయితే తొలిసారి ఎమ్మెల్యే అయిన ఆదిత్యను కేబినెట్‌లో తీసుకోవాలని సంకీర్ణ ప్రభుత్వం చివరి నిమిషంలో నిర్ణయించింది. సోమవారం మంత్రి వర్గ విస్తరణలో ఆయన కేబినెట్ మంత్రిగా ప్రమాణం చేశారు. ఇదిలా ఉంటే మహారాష్ట్ర రాజకీయాల్లో కేంద్ర బిందువుగా మారి.. రాత్రికి రాత్రే అనూహ్య పరిణామాలకు కారణమైన ఎన్సీపీ నేత అజిత్ పవార్.. గతంలో దేవేంద్ర ఫడణవీస్ మూడు రోజుల ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత పవార్ కుటుంబ సభ్యుల ఒత్తిడితో తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. అయితే, ఆ తర్వాత అజిత్ భవితవ్యంపై అనేక నీలినీడలు కమ్ముకున్నాయి. ఆయన్ను సంకీర్ణ మంత్రివర్గంలోకి తీసుకుంటారా లేదా అన్నదానిపై తెరవెనుక పెద్ద చర్చే జరిగింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పదవి కోసం ఎన్సీపీ అజిత్ వైపే మొగ్గుచూపినట్లు గతకొంతకాలంగా వార్తలు వినిపించాయి. తాజాగా వాటిని నిజం చేస్తూ.. మహా వికాస్ ఆఘాడీ కూటమి ఉపముఖ్యమంత్రి పగ్గాలను అజిత్‌కు అప్పజెప్పింది.

### చరిత్రలో నేటినిజం



కం॥ విభవము తో సినిమా కళ
నభ సమ్మును దాకునటుల నయుగా రయిడన్
"ప్రభువు" శివాజీ సుతుడై
ప్రభవించెను తమిళ నాట ప్రస్తుతుల గానన్!!
[డిశంబరు 31 ప్రభు గణేశన్ జననం]

(డిసెంబర్ 31 ప్రభు గణేశన్ జననం)



-రాధశ్రీ
సెల్: 9494481210

# ఉత్తరాదిపై చలి పంజా

**- శతాబ్దంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు**

**- ఢిల్లీని కప్పేసిన పొగమంచు**

**- శీతలగాలులకు గజగజలాడుతున్న ఢిల్లీ ప్రజలు**

**- విమాన రాకపోకలకు అంతరాయం, దారి మళ్లింపు**

**- నోయిడాలో పొగమంచు కారణంగా ప్రమాదం..**

## ఆరుగురు మృతి

**- అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని సూచన**

న్యూఢిల్లీ, డిసెంబర్30(ఆర్ఎన్ఎ) : ఉత్తరాదిని చలిపంజా వణికిస్తోంది. ఉదయం 10గంటల వరకు పొగమంచు ఉత్తరాదిలోని పలు ప్రాంతాలను కప్పేసి ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. దేశ రాజధాని ఢిల్లీలో పొగమంచుతో ప్రజలు బయటకురాలేని పరిస్థితి నెలకొంది. దట్టంగా అలుముకున్న మంచుతో ప్రజలు, వాహనదారులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక పలు ప్రాంతాల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఓవైపు చలిగాలులు, మరోవైపు పొగమంచుతో రాజధాని అతలాకుతలమవుతోంది. మంచు కారణంగా వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వం ఇదివరకే ఆదేశాలు జారీచేసింది. వాతావరణంలో మార్పులు కారణంగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోయాయి. సఫ్దర్‌జంగ్‌లో 2.6, పాలంలో 2.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గత మూడు రోజులుగా ఉత్తరాదితో సహా దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు అమాంతం పడిపోవడంతో జనం చలికి వణుకుతున్నారు. పొగ మంచు దట్టంగా కమ్మేయడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇదిలా ఉండగా ఉత్తరాది రాష్ట్రాల్లో చలి తీవ్రత మరింత పెరిగింది. ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీల దిగువన నమోదవుతున్నాయి. పొగమంచు కారణంగా ఢిల్లీలో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పొగ మంచు కారణంగా రన్‌వే 50 మీటర్ల నుంచి 175 మీటర్ల పరిధిలోపే కనిపిస్తోందని ఢిల్లీ విమానాశ్రయ వర్గాలు తెలిపాయి. దీంతో పలు విమానాలను దారి మళ్లించారు. అయితే విమానాలను రద్దు చేయలేదని ప్రకటించాయి. ఈ మేరకు ఒక సర్క్యులర్ జారీ చేశాయి. అటు ఉత్తర రైల్వే పరిధిలో 30 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఢిల్లీకి రావాల్సిన రైళ్లు దాదాపు 8గంటలు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఉత్తర రైల్వే అధికారులు వెల్లడించారు. ఇక, పర్వత ప్రాంతాలైన షిమ్లా, ముస్సోరిల కంటే ఢిల్లీలో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. దేశ రాజధానిలో వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదుకావడం సర్వసాధారణం. కానీ, ఈ ఏడాది చలి కూడా అదేస్థాయిలో ఉంది. గత 119 ఏళ్లలో డిసెంబరు నెల ఉష్ణోగ్రతలు అత్యల్పంగా నమోదుకావడం ఇది రెండోసారి. గతంలో 1997లో డిసెంబరులో సగటు ఉష్ణోగ్రత 2.5 డిగ్రీలు కాగా, ప్రస్తుతం దానికి సమీపంగా ఈ ఏడాది నమోదయ్యాయి. షిమ్లా, ముస్సోరిలో సాధారణ ఉష్ణోగ్రతలు 14 డిగ్రీల సెల్సియస్‌గా ఉంటే, ఢిల్లీ మాత్రం దీని కంటే దిగువ ఉన్నాయి. ఇదిలా ఉంటే ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులు ఇచ్చారు. మరోవైపు తప్పనిసరి అయితేనే ఉదయం వేళల్లో బయటకు రావాలని అక్కడి అధికారులు ప్రజలకు సూచించారు.

### కెనాల్‌లోకి దూసుకెళ్లిన కారు.. ఆరుగురు మృతి..

పొగ మంచు కారణంగా ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత యూపీలో ఆరుగురు మృత్యువాతపడ్డారు. పొగమంచు దట్టంగా అలముకోవడంతో వెలుతురు లేమితో గ్రేటర్ నోయిడాలో ఓ కారు అదుపు తప్పి కెనాల్‌లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందగా, మరో ఐదుగురు గాయపడ్డారు. వీరిలో ఇద్దరు మైనర్లు ఉన్నారు. బాధితులు యూపీలోని సంభాల్ నుంచి ఢిల్లీకి వెళుతుండగా ప్రమాదం సంభవించింది. పొగమంచు కారణంగా రహదారి సరిగ్గా కనిపించకపోవడమే ప్రమా దానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. సంభాల్‌కు చెందిన 11 మంది మారుతి ఎర్టిగాలో ఢిల్లీకి వెళ్తుండగా ఖరేలి కాల్వలోకి వాహనం దూసుకెళ్లింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన 11 మందిని హాస్పిటల్‌కు తరలించగా, అప్పటికే ఆరు గురు చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరిం చారు. మృతులు మహేశ్ (35), కిషన్‌లాల్ (50), నీరేశ్ (17), రామ్ ఖిలాదీ (75), మల్లు (12), నేత్రపాల్ (40)గా గుర్తించారు.

### బంగ్లాదేశ్‌లో 50 మంది మృతి..

బంగ్లాదేశ్‌లోనూ చలి విజృంభిస్తోంది. విపరీతమైన చలి వాతావరణం కారణంగా ఇప్పటివరకూ 50 మంది మృతి చెందారు. ఈ నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం దేశంలో డిసెంబరు 19న అత్యంత కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెతులియా పట్టణంలో 4.5 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రతలు చోటుచేసుకున్నాయి. కాగా చలి వాతావరణం కారణంగా ప్రజలు శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు.

## కొత్త సిఎస్ ఎవరన్నది ఉత్కంఠ

**నేటితో ముగియనున్న ఎస్‌కె జోషి పదవీకాలం**

హైదరాబాద్,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): తెలంగాణ సీఎస్ శైలేంద్ర కుమార్ జోషి పదవీకాలం మంగళవారంతో ముగియనున్నది. అయితే ఆయన స్థానంలో ఎవరొస్తారనేదానిపై ప్రస్తుతం తెలంగాణలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. మరోవైపు.. కొత్త సీఎస్ రేసులో అజయ్‌మిశ్రా, సోమేష్‌కుమార్, శాంతికుమారి, అధార్ సిన్హా ఉన్నారు. వీరిలో అజయ్ మిశ్రా, సోమేష్ కుమార్ రేసులో ముందంజలో ఉన్నారు. కాగా.. జూలైలో అజయ్‌మిశ్రా రిటైర్ కానున్నారు. మరోవైపు.. సోమేష్‌కుమార్ మరో మూడన్నరేళ్ల పాటు సర్వీసులో ఉండనున్నారు. అయితే.. సీనియార్టీ పరంగా అజయ్‌మిశ్రాకే ఎక్కువ అవకాశాలున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఆయనతో ప్రభుత్వానికి ఎలాంటి వివాదాల్లేవు. దీంతో ఆయనవైపే సీఎం మొగ్గు చూపే అవకాశాలు మెండుగా ఉన్నాయి. 1984 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన మిశ్రా 1960 జూలై 16న జన్మించారు. ఆయన పదవీ విరమణ 2020 జూలై వరకు ఉంటుంది. ప్రస్తుతం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఆయన పనిచేస్తున్నారు. కాగా.. మిశ్రా తెలంగాణ రాష్ట్రానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియామకం అయితే 2020 జూలై వరకు బాధ్యతలు నిర్వర్తిస్తారు.

## భవనంపై నుంచి పడ్డ వ్యక్తి మృతి

హైదరాబాద్,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): ప్రమాదవశాత్తు రెండతస్తుల భవనం నుంచి జారిపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ మట్టయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మారేడ్‌పల్లిలోని సర్వసుఖికాలనీలో నివాసం ఉంటున్న బండి శ్రీనివాస్(63) వ్యాపారి. శనివారం రాత్రి భోజనం చేసిన అనంతరం రెండంతస్తుల భవనం బాల్కానిపై వాకింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు పైనుంచి కింద పడ్డాడు. దీంతో తలకు తీవ్ర గాయం కావడంతో వెంటనే కుటుంబసభ్యులు సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చ్యూరీకి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

# నేవీలో హనీట్రాప్ చిచ్చు

**- స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియాపై ఆంక్షలు విధింపు**

**- సంచలన నిర్ణయం తీసుకున్న నేవీ అధికారులు**

న్యూఢిల్లీ, డిసెంబర్30(ఆర్ఎన్ఎ) : నౌకాదళానికి చెందిన కీలక రహస్యాలను పాకిస్థాన్‌కు చేరవేస్తున్న ఏడుగురు సిబ్బందిని విశాఖపట్నంలో ఏపీ నిఘా వర్గాలు అదుపులోకి తీసుకున్న విషయ తెలిసింది. హనీట్రాప్‌లో చిక్కుకున్న ఈ నేవీ ఉద్యోగులు కీలక సమాచారాన్ని అందించడం రక్షణ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో చర్యలకు ఉపక్రమించిన నేవీ.. ఆన్‌లైన్ ద్వారా ముప్పు పొంచి ఉండటంతో సోషల్ మీడియా, స్మార్ట్‌ఫోన్ల వినియోగంపై ఆంక్షలు విధించింది. నౌకాదళ స్థావరాలు, డాక్‌యార్డ్‌లు, యుద్ధ నౌకల్లో నేవీ బృంది ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ లాంటి యాప్‌లు, నెట్‌వర్కింగ్, బ్లాగ్స్, ఇ-కామర్స్ వెబ్‌సైట్లను వంటివి ఉపయోగించుకుండా నిషేధం విధించింది. ఈ సమయంలో స్మార్ట్‌ఫోన్‌లను కూడా వినియోగించరాదని ఆదేశించింది. నేవీ సిబ్బంది హనీ ట్రాప్‌లో చిక్కుకోకుండా ఉండేందుకు ఇలాంటి నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నంలోని ఈస్టర్న్ నావెల్ కమాండ్‌కు చెందిన కీలక సమాచారాన్ని పాక్‌కు చేరవేస్తున్న గూఢచర్య రాకెట్‌ను ఆంధ్రప్రదేశ్ కౌంటర్ ఇంటెలిజెన్స్ వింగ్ డిసెంబరు 20న బట్టబయలు చేసిన విషయం తెలిసిందే. ఆపరేషన్ డాల్ఫిన్ నోస్ పేరుతో కేంద్ర, నౌకాదళ నిఘా విభాగం, ఏపీ పోలీసులు కలిసి ఈ భారీ ఆపరేషన్ చేపట్టారు. గూఢచర్యానికి పాల్పడిన ఏడుగురు ఉద్యోగులు, ఒక హవాలా ఏజెంట్‌ను అరెస్టు చేశారు. ఇండియన్ నేవీలో 2017లో చేరిన ఈ ఉద్యోగులు 2018లో ఫేస్‌బుక్ ద్వారా హనీట్రాప్‌లో చిక్కుకున్నట్లు గుర్తించారు. పాక్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ హనీ ట్రాప్‌లో చిక్కుకున్న వీళ్లు.. హవాలా సొమ్ముకు ఆశపడి దేశ రహస్యాలను వారికి చేరవేసినట్టు అధికారులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. తూర్పు నావికాదళ కమాండ్ అయిన విశాఖపట్నం కేంద్రంగా గూఢచర్యం జరుగుతున్నట్లుగా గుర్తించిన నిఘా సంస్థలు ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ డాల్ఫిన్స్ నోస్ అని పేరు సూచించాయి. అరెస్టైన వారు గతంలో విశాఖ కేంద్రంగా పని టచేసినట్టు తెలిసింది. దేశ భద్రతకు సంబంధించిన అంశాలు ముడిపడి ఉండటంతో విచారణ పూర్తయ్యే వరకూ వివరాలు వెల్లడించలేమని అధికారులు తెలిపారు.

# నుమాయిష్‌తో నగరానికి ప్రత్యేక అనుబంధం

**79 ఏన్నేళ్లయినా తగ్గని ప్రజల ఆదరణ**

**1నుంచి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు**

హైదరాబాద్,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): హైదరాబాద్‌కు నుమాయిష్‌కు విడదీయరాని అనుబంధం ఉంది. ఎన్నో ఏళ్లుగా ఎగ్జిబిషన్‌కు ఆదరణ కొనసాగుతూనే ఉంది.గత ఏడాది నుమాయిష్‌లో జరిగిన అగ్ని ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. 79 ఏండ్ల చరిత్రలో ఎప్పుడూ ఇబ్బంది కలుగలేదని, కానీ గత ఏడాది కొంత బాధ కలిగించే అగ్నిప్రమాదం జరిగిందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తంచేశారు. 80వ అఖిల భారత ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్- 2020 జనవరి 1 నుంచి ప్రారంభం కానుంది. ప్రజల భద్రత, వసతులను దృష్టిలో ఉంచుకొని స్టాళ్ల సంఖ్యను తగ్గించామని చెప్పారు. ఎగ్జిబిషన్‌లో విశాలమైన స్టాళ్లు, రోడ్లు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆదాయం తగ్గినా పర్వాలేదు కానీ రక్షణ విషయంలో వెనక్కి తగ్గేది లేదని వైద్యారోగ్యశాఖ మంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్ స్పష్టంచేశారు. ఎగ్జిబిషన్ ప్రారంభానికి మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మేయర్ బొంతు రామ్మోహన్ హాజరవుతారని తెలిపారు. రాత్రి 11 గంటలవరకు మెట్రో రైళ్లను నడిపేందుకు మెట్రో యాజమాన్యం అంగీకరించిందని సొసైటీ సభ్యులు తెలిపారు.

సురక్షితమైన, ఆహ్లాదకరమైన అనుభూతిని మిగిల్చేలా ఎగ్జిబిషన్ ఉంటుందని, 45 రోజులపాటు కొనసాగుతుందన్నారు. ఎగ్జిబిషన్‌లో స్మోకింగ్, స్టాళ్లలో గ్యాస్, కిరోసిన్ స్టౌవ్‌ల ఉపయోగంపై పూర్తిగా నిషేధం విధించామన్నారు. గతేడాది అగ్నిప్రమాదంలో నష్టపోయినవారందరినీ ఆదుకున్నామని చెప్పారు. ఈసారి రూ.3 కోట్లు వెచ్చించి పటిష్ఠ చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. అనుకోకుండా అగ్నిప్రమాదం జరిగితే దానిని నివారించగల మెకానిజాన్ని ప్రతి స్టాల్‌లో ఏర్పాటుచేశామని తెలిపారు. భూగర్భ ఎలక్ట్రికల్ కేబులింగ్ ఏర్పాటుచేశామన్నారు. ప్రతి స్టాల్‌కు బీమా చేయించామని చెప్పారు. 40 మంది సిబ్బందికి అగ్నిమాపక శిక్షణ ఇచ్చి 24 గంటలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి రాష్ట్రం నుంచి తమ స్టాళ్లను ఏర్పాటుచేస్తారని, నుమాయిష్‌తో సంబంధం ఉన్నవాళ్లంతా తమ కుటుంబసభ్యులేనని అన్నారు. నగరవాసికి నుమాయిష్‌తో ప్రత్యేక అనుబంధం ఉన్నదని చెప్పారు. అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సొసైటీ ద్వారా వచ్చిన ఆదాయంతో 18 కళాశాలల్లో.. 30 వేల మంది విద్యార్థులకు విద్యనందించగలిగామన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ ఎప్పుడూ వ్యాపార కోణంలోనే పనిచేయబోదని మంత్రి ఈటల రాజేందర్ స్పష్టంచేశారు. సొసైటీ ప్రైవేట్ సంస్థ కాదని అన్నారు. కొంతమంది కావాలనే సొసైటీపై తప్పుడు కేసులు వేస్తున్నారని విచారం వ్యక్తంచేశారు. ఎగ్జిబిషన్ సొసైటీ నేపథ్యం, గొప్పతనంపై కోర్టులకు కూడా సంపూర్ణమైన అవగాహన ఉన్నదన్నారు. సొసైటీ గొప్పతనాన్ని, గౌరవాన్ని, ఔన్నత్యాన్ని, సంప్రదాయాన్ని నిలబెట్టడంలో జడ్జీలు కూడా తమ పాత్ర నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు.



ఆల్‌ఇండియా వర్కింగ్ జర్నలిస్టుల ద్వితీయ మహాసభల పోస్టర్‌ను హైదరాబాద్‌లో ఆవిష్కరించిన హిమాచల్ గవర్నర్ దత్తాత్రేయ

# 'ఓం'కారం సర్వవేదానుసారం..

వేదాలు ఉపనిషత్తులు ఓంకారాన్ని తపస్సుగా,ధ్యానంగా ఘోషిస్తున్నాయి. ఓంకారాన్ని సాధన చేయండని ప్రేరేపిస్తున్నాయి. ఓం స్మర, ఓం స్మర ఓంకారాన్ని స్మరించమని యజుర్వేదమాదేశించింది. ఓంకారాన్ని స్మరించడం వలన, కీర్తించడంవలన, జపించడం వలన, శ్రవణం చేయడం వల్ల మానవుడు పరమాత్మను పొంది తీరుతాడని అందువల్ల ఓంకార పరాయణువు కమ్మని శాస్త్రాలు శాసిస్తున్నాయి. ప్రణవాన్ని ఉపాసించడం వలన పరమాత్మ సాక్షాత్కరిస్తుందని వేదాలు చెబుతున్నాయి. ఓంకారోరాసన మృత్యు విముక్త చేసి పరమేశ్వర సాక్షాత్కారం కలిగిస్తుంది. ఓంకారోపాసకునికి ఐహికాముష్మికములన్నీ సిద్ధిస్తున్నాయి. ఓంకారోపాసన వలన పరమానందాన్ని పొందవచ్చు. ఓంకారోపాసకుని ప్రతి అవయవంలోనూ శక్తి నిక్షేపముంది కాబట్టి శత్రువులెవరు అతనిని ఎదరించడానికి సాహసించరు. ఒకవేళ సాహసంతో ఎదిరిస్తే నశించి తీరుతారు. ఓ మహాత్మా! జీవితమంతా ఓంకారాన్ని ధ్యానించువారే లోకాన్ని చెందుతున్నారని తెలియచెప్పవలసిందని సత్యకాముడు పిప్పలాద మహర్షిని అడిగాడు. అపుడు మహర్షి ఓ సత్యకామా! ఈ ఓంకారము పరబ్రహ్మము. అపరబ్రహ్మము ఇదే! దీని తత్వాన్ని తెలుసుకున్నవారు పరమాత్మను పొందుతున్నారు. ఒక మాత్ర కాలంలోనే ఉచ్చరించే ఓంకారాన్ని ధ్యానించే వారు అచిరకాలంలో భూతలంలో కనిపిస్తున్నారు.

నేటినిజం

మంగళవారం 31-12-2019

ఋగ్వేదం లోని ఋక్కులు అతన్ని మానవజన్మలోనే పుట్టిస్తుంటాయి. అతడు బ్రహ్మ చర్యాన్ని పాటించడం వలన మహామహిమ కలవాడగుచున్నాడు.

రెండు మాత్రల కాలంలో ఓంకారాన్ని ధ్యానించునట్లైన చంద్రలోకాన్ని చేరుతున్నాడు. యజుర్వేద మంత్రాలు వారినక్కడికే కొనిపోతున్నాయి. వారక్కడ సమస్త భోగాలను అనుభవించి మరల భూలోకాన్ని చేరుతున్నాడు. మూడు మాత్రల కాలంలో ఉచ్చరించే ఓంకార పరమేశ్వరుని నిరంతరం ధ్యానించేవారు తేజోమయమయిన సూర్యలోకాన్ని చేరుతున్నారు. కుబుసాన్ని విడచిన పామువలె సమస్త పాప విముక్తులై సామవేద సాతు శాస్త్రాలతో బ్రహ్మ లోకాన్ని పొందుతున్నాడు. ఇలా ఓంకారంలోని మూడు మాత్రలు పరస్పరం సంబంధాన్ని కలిగి ఉంటాయి. ఇటువంటి ఓంకారాన్ని దృఢసంకల్పంతో ధ్యానించినంతనే పరమేశ్వరుణ్ణి చేరుతున్నారు. ఓంకారం నుండి మంగళ ప్రదనాదం వెలువడుతుంటుంది. ఓంకారం శాశ్వత బ్రహ్మము. దాని ప్రభావాన్ని స్పష్టపరిచేది ప్రపంచమే! ఓంకారంతో సామగానం చేస్తున్నారు. ఓంకారాన్ని ఉచ్చరిస్తూ దర్శనాది శాస్త్రాలు చదువుతున్నారు. ఓం అంటూ అధ్వంస్యపుప్రతిగిర మంత్రాన్ని ప్రారంభిస్తున్నాడు. ఓం అనే ప్రేషతో బ్రహ్మ యజ్ఞాన్ని ప్రారంభించడానికి అనుమతి ఇస్తున్నాడు. ఓంకారాన్ని ఉచ్చరిస్తూ వేదాధ్యయాన్ని ఆరంభించే బ్రాహ్మణుడు ఓంకార ప్రభావంతో పరబ్రహ్మను పొందుతున్నాడని, చేరుకోగలుగుతున్నాడని తైత్తిరీయ శీక్షావల్లి చెబుతూంది. పవిత్రాత్మలయిన ఓంకార సంబంధమయిన జ్ఞానమునకు విరుద్ధాలైన విజ్ఞానమంతా తిరస్కరించదగినదే అన్నాడు శ్రీరామతీర్థస్వామివారు. ఇది వాజ్మయమే కాకుండా ఎందరో మహాత్ములను సందర్భానుసారంగా సృష్టించగలిగినది..

## మున్సిపల్ ఎన్నికల్లో సత్తాకు బిజెపి యత్నం

### ఎంపిక చేసిన సిటీల్లో పాగాకు వ్యూహం

హైదరాబాద్,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని బీజేపీ వ్యూహంపన్నుతోంది. ప్రభుత్వ వ్యతిరేకతను ఆధారంచేసుకుని సత్తాచాటాలని చూస్తోంది. అయితే ఏ మేరకు విజయం సాధిస్తుందన్నది పక్కనపెడితే తమ కార్యకలాపాలను మాత్రం విస్తృతం చేస్తోంది. ప్రధానంగా ఎంపిలుగా ఉన్ననిజామాబాద్,కరీంనగర్, సికింద్రాబద్పరిధిలోని మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే వివిధ జిల్లాల్లో గెలుపు అవకాశాలు ఉన్న మున్సిపాలిటీల్లో పాగా వేయడం ద్వారా అధికార పార్టీని అడ్డుకోవాలని చూస్తున్నారు. ఈ సందర్భంగా కోర్‌కమిటీ పలు నిర్ణయాలు తీసుకుంది. ఈ మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు పనిచేయాలని సమావేశం నిర్ణయించింది. ప్రతి పార్లమెంటు పరిధిలో మున్సిపల్ ఎలక్షన్స్ మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తీర్మానించింది. అలాగే పౌరసత్వ సవరణ చట్టం విషయంలో ప్రధాని మోదీని ఉద్దేశించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను సమావేశం తప్పుబట్టింది. ఇకపోతే మునిసిపల్ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని బీజేపీ ఎమ్మెల్సీ, న్యాయవాది రామచంద్ర రావు ఆరోపించారు. రిజర్వేషన్లు ఖరారయ్యాకే షెడ్యూల్ విడుదల చేయాల్సి ఉండగా, అధికార పార్టీకి అనుకూలంగా ఎస్ఈసీ వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈవిషయమై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. మునిసిపాలిటీల అభివృద్ధి బీజేపీకే సాధ్యమన్న నినాదంతో ఎన్నికలకు వెళ్తామని, ఒంటరిగానే పోటీ చేస్తామని పేర్కొన్నారు. మోదీని రాజకీయంగా ఎదుర్కోలేక పౌరసత్వ సవరణ చట్టంపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని ఆరోపించారు. సీఏఏపై నిరసనకు కాంగ్రెస్, వామపక్షాలను కలుపుకొని పోవాలని మజ్లిస్‌కు సీఎం కేసీఆర్ సలహాలు ఇస్తున్నారని దుయ్యబట్టారు. మజ్లిస్‌కు తోకపార్టీగా మారిన టీఆర్ఎస్.. వారి ఎజెండాను రాష్ట్రంలో అమలు చేస్తోందని ఆరోపించారు. కాబోయే సీఎం కేటీఆర్ అంటూ కావాలనే లీకులిస్తున్నారని విమర్శించారు. మజ్లిస్ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని బీజేపీ నిర్ణయించింది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో ర్యాలీలు చేపట్టనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. మతం పేరిట మజ్లిస్ విభజన రాజకీయాలు చేస్తోందని ఆయన మండిపడ్డారు. దీనిపై ఆ పార్టీని నిలదీయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## హామీలను పట్టించుకోని టీఆర్ఎస్ సర్కార్: సిపిఎం

నల్లగొండ,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, రెండు పడక గదుల ఇళ్లు, దళితులకు మూడెకరాల భూ పంపిణీ హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి ఎద్దేవా చేశారు. భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుండా తీరని అన్యాయం చేశారని దుయ్యబట్టారు. భూ సేకరణ చట్టానికి సవరణ చేయడం ద్వారా పేదరైతులకు అన్యాయం జరగగలదని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యక్తిగత నిర్ణయాలు, ప్రజావ్యతిరేక విధానాలతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో ప్రజలు ప్రత్యామ్నాయ రాజకీయాలు కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే పాలకులు కానీ.. ప్రస్తుతం ప్రజాప్రతినిధుల వింత విన్యాసాలతో ప్రజలు ప్రేక్షకులయ్యారని విమర్శించారు. ప్రజాప్రతినిధులు స్వార్థ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తెరాస ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తెరాస ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయని, రుణమఫీని సైతం సక్రమంగా చెల్లించలేదని అన్నారు. గడిచిన నాలుగేళ్లల్లో ప్రజలకు ఈ ప్రభుత్వాలు ఎటువంటి మేలు చేయలేదని ఆరోపించారు. తెలంగాణ జెండా మోసిన ఉద్యమ కారులను కేసీఆర్ ఏనాడో మరిచాడని ఎద్దేవా చేశారు.

## హెల్త్ కార్డుల జారీ అభినందనీయం

కొత్తగూడెం,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): పేదబ్రాహ్మణులకు ఆరోగ్య కార్డులు అందచేయడంపై బ్రాహ్మణ సేవాసంఘం హర్షం వ్యక్తం చేసింది. ఇది పేదలకు ఎంతో మేలు చేసే కార్యక్రమమని అన్నారు. జిల్లాలో కూడా ఇది త్వరలోనే వర్తించగలదని జిల్లా అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది పలివెల సాంబశివరావు అన్నారు. ఇందుకు కృషి చేసిన అధ్యక్షుడు కెవి రమణాచారిని అభినందించారు. పేద బ్రాహ్మణులు ప్రభుత్వ కార్యక్రమాలను వినియోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సంఘం అధ్యక్షుడు పలివెల సాంబశివరావు అన్నారు.ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించిందని, దీని వలన నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని, అంతేకాక వివిధ కార్యాక్రమాలకు కూడా ఆర్థిక సాయం లభిస్తోందన్నారు. సంఘంలోని సభ్యులందరూ ఐక్యంగా ఉండి సంఘ బలోపేతానికి కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

### పొగమంచు కారణంగా

## ఆరుగురు జల సమాధి

నోయిడా డిసెంబర్30 : దట్టమైన పొగమంచు కారణంగా ఆరుగురు వ్యక్తులు జల సమాధి అయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాకు సమీపంలో కారు అదుపుతప్పి రోడ్డుపక్కనే ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. పొగమంచు కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడడంతో వారిని చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. మృతులంతా శాంబాల్ జిల్లాకు చెందిన వారు. వీరు ఢిల్లీకి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.



# సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయి: మంత్రి మల్లారెడ్డి




కుత్బుల్లాపూర్ , డిసెంబర్ 30: రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇవాళ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బహదూర్ పల్లిలో దుండిగల్ మున్సిపాలిటీ టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి మల్లారెడ్డి.. సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో, మంత్రి కేటీఆర్ సారథ్యంలో టీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వేల కోట్ల నిధులతో రాష్ట్రంలో చేస్తున్న ప్రగతే పార్టీని గెలిపిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖయమన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు, ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజధాని ఏదో తేల్చుకుంటే మంచిది!

హైదరాబాద్, డిసెంబర్ 30:ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతినే ఉంచాలని డిమాండ్ చేస్తూ రాజధాని గ్రామాల్లో కొనసాగుతున్న ఆందోళనలు ఇప్పట్లో సద్దుమణిగేలా లేవు. దీనికి చిచ్చు పెట్టిన అధికార వైకాపా మంత్రులు ఇప్పటికీ సమస్యను రాజేస్తున్నారే తప్ప చల్లార్చే ప్రయత్నం చేయడం లేదు. దీంతో రాజధాని లేని రాష్ట్రంగా ఎపి అప్రతిష్టను మూట గట్టుకుంటోంది. ఇది ప్రభుత్వానికి అంత మంచిది కాదు. త్వరగా రాజధాని ఏదో ఒకటి తేల్చుకుని దానిని నిర్మించుకుంటే మంచిది. ఇకపోతే అమరావతి రాజధాని గ్రామాలైన తుళ్లూరు, మందడం ప్రాంతాల్లో మహాధర్నాలు, వెలగపూడిలో రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తున్నారు. ఉదయాన్నే రైతులు, రైతు కూలీలు, మహిళలు రోడ్డపైకి వచ్చి దీక్షా శిబిరాల్లో పాల్గొనడం నిత్యకృత్యంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున రైతులు, ప్రజలు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం,నిరిసనలు వ్యకత్ం చేయడం జరుగుతోంది. ఇదంతా టిడిపి కుట్ర అంటూ, తాము పట్టిన కుందేటికి మూడు రాజధానులంటూ వ్యాఖ్యలతో రెచ్చగొడు తున్నారు. ప్రస్తుత అమరావతిలో ఏముందంటూ అసలు రాజధాని అన్న ప్రస్తావన లేకుండా పాలన సాగిస్తున్నారు. బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తదితరులు నిత్యం ఏదో ఓ కామెంట్ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే అమరావతిని తేల్చే వరకు రైతులు ఆందోళన విరమించేలా లేరు. ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రైతులు మండిపడుతున్నారు. అర్ధరాత్రి దాటాక తమ ఇళ్లలో పోలీసులు తనిఖీలు చేస్తున్నారని, కొందరిని అరెస్టు చేసి తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ బిడ్డలను తీసుకెళ్లిన పోలీసులు, తమను పెయిడ్ ఆర్టిస్టులు అంటూ కించపరుస్తూ మాట్లాడిన వారిపై ఏం చర్యలు తీసుకుంటారని నిలదీశారు.

నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని తరలించవద్దంటూ రైతులు, గ్రామస్తులు, అఖిలపక్ష నేతలు నిరసన ర్యాలీ కొనసాగించడం కారణంఅ పోయేది ప్రభుత్వ పరువే అన్నది నేతలు గుర్తించడం లేదు. సేవ్ అమరావతి పేరిట అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటైన ఐక్య కార్యాచరణ కమిటీ బృందం సోమవారం రాజధాని గ్రామాల్లో పర్యటనకు పూనుకుంది. గ్రామాలలో పర్యటించి, రైతులు చేస్తున్న ఆందోళనకు సంఘీభావం తెలిపింది. టీడీపీ, కాంగ్రెస్, సీపీఐ, జనసేన, దళిత, వర్తక, వాణిజ్య, ప్రజా సంఘాలు, న్యాయవాదులు, ప్రజలు అమరావతికి మద్దతుగా నిలిచారు. మొత్తంగా మంత్రులు,సిఎం వ్యాఖ్యలతో అమరావతి రాజధాని ఉద్యమం మహోధృతమైంది. రాజధానిపై మంటలు ఇంకా రగులుతూనే ఉన్నాయి. మూడు రాజధానులను నిరసిస్తూ, అమరావతిని కొనసాగించాలంటూ రాజధానివాసులు చేపట్టిన ఆందోళనలు మధ్యమధ్యలో రణరంగాన్ని తలపిస్తోంది. విజయవాడ వేదికగా అమరావతి రాజధాని పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలు సమర శంఖాన్ని పూరించాయి. భారీ ర్యాలీలు, మానవహారాలు, ధర్నాలు, జలదీక్షలు కొనసాగాయి. మహిళలు పిల్లాపాపలతో తరలివచ్చి ఆందోళనలో పాల్గొని అమరావతిని తరలించొద్దంటూ కన్నీరు పెట్టుకుంటున్నారు. రాజధాని ప్రాంతంలో విజయవాడ వేదికగా ఉద్యమం ఊపందుకుంది. న్యాయవాదులు ఇప్పటికే రో÷-దడెక్కగా.. రవాణారంగ ప్రతినిధులు ఆందోళనలో భాగస్వాములయ్యారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావటంతో కార్యక్రమాలు విజయవంతమవుతున్నాయి. అమరావతి రాజధాని పరిరక్షణ వేదిక ఆవిర్భావంతో ఆందోళనలు పతాక స్థాయికి చేరుకుంటున్నాయి. అమరావతి తరలింపు ఆపాలి ! సంపూర్ణ రాజధానిగా అమరావతిని కొనసాగించాలి ! ప్రాంతీయ విద్వేషాలు, వైషమ్యాలను రెచ్చగొట్టొందంటూ రాజధాని పరిరక్షణ వేదిక కదం తొక్కుతోంది. సంయుక్త పోరాటాలు చేయటానికి అనుక్షణం సంసిద్ధంగా ఉన్నామన్న సంకేతాలను అమరావతి రాజధాని పరిరక్షణ వేదిక పంపుతోంది. తమ ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఆందోళనలే కాకుండా.. కేంద్ర స్థాయిలో సమస్య తీవ్రతను తీసుకువెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తోంది. రాజకీయ పక్షాల భాగస్వామ్యాన్ని కూడా ప్రోదిచేసుకునేందుకు ఇప్పటికే పొలిటికల్ జేఏసీని కూడా ఏర్పాటు చేశారు. ఇది కూడా అమరావతి రాజధాని పరిరక్షణ వేదికతో కలిసి పనిచేస్తోంది. అమరావతిలోనే పూర్తిస్థాయి రాజధానిని కొనసాగించాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేసింది. రాజధాని నిర్మాణం కోసం 33000 ఎకరాల భూమిని ఇచ్చిన రైతుల త్యాగాలను అపహాస్యం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం మూడు రాజధానుల ప్రతిపాదనను తెరపైకి తీసుకురావటం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రాజధాని తరలింపు ఆలోచనను మానుకోవాలని వారు హితవు పలికారు. విభజన తర్వాత మిగిలిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచస్థాయి రాజధానిగా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో అమరావతిని ఎంపిక చేశారని, దీని తరలింపు విధానాలను వ్యతిరేకిస్తు న్నామని ఆందోళనకారులు పదేపదే మెచ్చరిస్తున్నారు. అమరావతిని రాజధానిగా ప్రకటించిన తర్వాత అక్కడ రూ.10 వేల కోట్ల మేర పెట్టుబడులు పెట్టారని, అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయని వారు పేర్కొన్నారు. అమరావతిని రాజధానిగా ప్రకటించినపుడు ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు కూడా తమ అంగీకారం తెలిపాయని, ఎక్కడా వ్యతిరేకత రాలేదని చెప్పారు. అసెంబ్లీలో సమర్థించిన ఆనాటి విపక్ష నేత,నేటి సిఎం వైఎస్ జగన్ ఇప్పుడు మూడు రాజధానులంటూ ప్రకటించడాన్ని వారు నిలదీస్తున్నారు.

టిడిపి ఇన్‌సాడ్ ట్రేడింగ్ జరిపితే విచారణచేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం ప్రకటన ద్వారా ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. మొత్తంగా దీనిని చల్లార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. త్వరగా రాజధాని ఏదో తేల్చుకుని ముందుకు సాగకుంటే ప్రభుత్వానికి కూడా అప్రతిష్ట కానుంది.

# కొత్త ఏడాది కోసం పోలీసుల విస్తృత ఏర్పాట్లు

### అపశ్రుతులు దొర్లకుండా చర్యలు
### మాదకద్రవ్యాల సరఫరాదారులపై నిఘా
### పలు ప్రాంతాల్లో చెక్ పోస్టులు..

హైదరాబాద్,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): కొత్త సంవత్సరాదికి స్వాగతం పలుకుతూ డిసెంబర్ 31న రాత్రినిర్వహించే వేడుకలపై గ్రేటర్‌లోని మూడు పోలీస్ కమిషనరేట్ల పోలీసులు దృష్టి పెట్టారు. గతేడాది అమలు చేసినట్టుగానే ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయనున్నారు. ఆ రోజు ఒక్క ప్రమాదం కూడా జరగకుండా చూడాలని నిర్ణయించారు. న్యూ ఇయర్ వేడుకలకు డిసెంబర్ 31న రాత్రి 8 నుంచి ఒంటి గంట వరకే అనుమతి ఉంది. ఒకవేళ ఎవరైనా ఈ సమయం మించి ఈవెంట్లు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకో నున్నారు. 'ఈవెంట్లలో డీజేలకు అనుమతి లేదు. సౌండ్ సిస్టంల విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించాలని, డ్రగ్స్, హుక్కా వంటివి పూర్తిగా నిషిద్ధం. వీటిపై గట్టి పోలీస్ నిఘా ఉంటుంది. రేవ్ పార్టీలకు కూడా అనుమతి లేదు. ఈవెంట్లలో భద్రతను నిర్వాహకులే చూసుకోవాలి. అగ్ని ప్రమాదం జరిగితే మంటలను అదుపు చేసేందుకు అగ్నిమాపక పరికరాల్(÷ర్ ఎక్స్‌టింగుషర్లు)ను సిద్ధంగా ఉంచుకోవాలి. పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ఆయా పార్టీల నిర్వాహకులదే. అవసరం మేరకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను కూడా నియమించుకోవాలి. సీసీటీవీ కెమెరాలు అమర్చుకోవాలి. వేడుకల్లో ఆయుధాలకు అనుమతి లేదు. వేడుకలకు అనుమతి తీసుకున్న వారు కార్యక్రమాన్ని వీడియో రికార్డ్ చేసి పోలీసులకు రెండు రోజుల్లో సమర్పించాలి. ఈవెంట్‌లో ఏమైనా గొడవ జరిగి ఎవరి ప్రాణాలైనా పోతే నిర్వాహకుడినే విచారిస్తా'మని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. న్యూ ఇయర్ పేరుతో పూటుగా మద్యం తాగి వాహనంపై దూసుకెళదామనుకునేవారికి ముందుగానే బ్రేకులు వేయనున్నారు. అయితే, ఈసారి మద్యం మత్తులో వాహనం నడుపుతూ పోలీసులకు చిక్కితే మాత్రం రూ.10 వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష పడుతుందని, మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ కూడా సస్పెన్షన్ చేయనున్నట్టు సైబరాబాద్, రాచకొండ పోలీసుకమిషనర్లు వీసీ సజ్జనార్, మహేష్ భగవత్ హెచ్చరించారు. అందరిరక్షణను దృష్టిలో ఉంచుకొని పోలీసులు చేపట్టే ఈ తనిఖీలకు నగరవాసులు సహకరించాలని వారు కోరారు. వేడుకల నేపథ్యంలో బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్‌లు, రిసార్టులు, కన్వెన్షన్ సెంటర్లు హోటల్స్, ఈవెంట్ నిర్వాహకులకు ఇప్పటికే దిశానిర్దేశం చేశారు. డిసెంబర్ 31 సంబరాల కోసం మద్యం అమ్మకాలు జోరందుకున్నాయి. 2018 డిసెంబర్ చివరి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.600 కోట్లకు పైగా లిక్కర్ అమ్మకాలు సాగడంతో ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. అయితే, ఇటీవలే మద్యం ధరలను పెంచడంతో ఈసారి 'డబుల్' ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. సాధారణ రోజుల్లో రోజుకు రూ.50 కోట్ల నుంచి రూ.70 కోట్ల వరకు మద్యం అమ్ముడవుతోంది. ఈసారి కూడా గ్రేటర్‌లో పెద్ద సంఖ్యలో ఈవెంట్లకు అనుమతులు మంజూరు చేయడం, రాత్రి ఒంటి గంట వరకు బార్లకు అనుమతివ్వడంతో లిక్కర్ అమ్మకాలు రికార్డు స్థాయిలో సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఔటర్ రింగ్ రోడ్డుపై డిసెంబర్ 31 రాత్రి 11 నుంచి తెల్లవారుజాము 5 గంటల వరకు వాహనాలను అనుమతించరు. అయితే, శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లేవారు టికెట్ చూపిస్తే మినహాయింపు ఉంటుంది. అలాగే, బేగంపేట ఫ్లైఓవర్ మినహాయించి మిగతా ÷÷-ల ఓవర్లను రాత్రి 11 నుంచి ఉదయం 5 గంటల వరకు మూసివేయనున్నారు. యాసాల్‌కు హైదరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో 124 ఈవెంట్లకు, సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 75 ఈవెంట్లకు, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో 33 ఈవెంట్లకు అనుమతిచ్చారు. డ్రంకన్ డ్రైవ్ తనిఖీల కోసం ప్రత్యేక పోలీసు బృందాలు పనిచేయనున్నట్టు నేపథ్యంలో మద్యం తాగి వాహనాలు నడపకపోవడమే మంచిది. డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడితే వాహనం సీజ్ చేస్తాం. పార్టీల నిర్వాహకులు క్యాబ్‌లు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలి.

## కొత్త సంవత్సర వేడుకలకు నగరం ముస్తాబు

### పలుచోట్ల లైటింగ్ ఏర్పాట్లు
### ఆకట్టుకుంటున్న అలంకరణలు

హైదరాబాద్,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ నూతన సంవత్సర వేడుకలకు ముస్తాబయ్యింది. నగరంలో పలు హోటళ్లు, పబ్బులు, రిసార్టులు ప్రత్యేక కార్యక్రమాలతో హోరెత్తించనున్నాయి. వీధులన్నీ లైటింగ్ మెరుపులతో దర్పనమివ్వనున్నాయి. ప్రధాన కూడళ్లు షాపింగ్మాల్స్ ప్రత్యేక అలంకరణలతో కనిపిస్తున్నాయి. స్టార్ హోటళ్లు, పబ్బులు, రిసార్టుల్లో ధగదగలు మెరుస్తున్నాయి. ప్రతి ఏటా మాదిరిగానే యువత పత్యేక ఏర్పాట్లలో తలమునకలయ్యింది. మరోవైపు పోలీసులు తమ ఏర్పాట్లలో తామున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనజరక్కుండా చర్యలకు ఉద్యుక్తులవుతున్నారు. ఇందులో భాగంగా డిసెంబరు 31 రాత్రి నుంచి 2018 జనవరి 1న ఉదయం వరకూ ఒక్క ప్రమాదం కూడా జరక్కుండా పోలీస్ ఉన్నతాధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.. ఇందులో భాగంగానే పబ్బులు, బార్లలో వేడుకలపై ఆంక్షలు విధించారు. మద్యం సరఫరాపై నిబంధన విధించారు. డిసెంబరు 31 రాత్రి 10 గంటల నుంచి జనవరి 1న తెల్లవారుజాము 5 గంటల వరకూ ప్రత్యేక డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించనున్నామని ట్రాఫిక్ పోలీసులు వివరించారు. అర్ధరాత్రి సంబరాలు.. యువతీ యువకుల కేరింతలు.. హోరెత్తే సంగీతం.. హుషారెక్కించే వాతావరణం.. కొత్త సంవత్సరానికి స్వాగతం చెబుతూ డిసెంబరు 31న నగరమంతా పండుగ చేసుకునే వాతావరణం కనిపిస్తోంది. కొత్త సంవత్సర సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా వినోదాలు, వేడుకలపై పోలీస్‌యంత్రాగం దృష్టి కేంద్రీకరించింది. వేడుకలు సంతోషంగా పూర్తవ్వాలన్న లక్ష్యంతో ప్రత్యేక డ్రంకెన్‌డ్రైవ్‌ను నిర్వహిస్తామని స్పష్టం చేశారు.తనిఖీలు నిర్వహించడం ద్వారా మద్యం తాగిన వారి వాహనాలు స్వాధీనం చేసుకుని ఆటోలు, ఇతర వాహనాల్లో గమ్యస్థానాలకు చేరుస్తామన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలు చేస్తున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు పబ్బులు, బార్ల యజమానులకు తాఖీదులు జారీ చేశారు. ప్రతి బృందంలో ఒకరు తాగకుండా ఉండాలని, ఇందుకు బాధ్యత యజమానులు తీసుకోవాలని ఆదేశించారు. ఒకరికి మద్యం సరఫరా చేయకూడదని పేర్కొన్నారు. వేడుకలు పూర్తయ్యాక బృందం సభ్యులను సురక్షితంగా తీసుకెళ్లేందుకు ఒక్కరుండాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మోతాదుకు మించి మద్యం తాగిన ప్రతి ఒక్కరినీ పబ్బులు, బార్లలోపలే బ్రీత్ అనలైజర్లతో తనిఖీలు చేయాలని సూచించారు. మద్యం తాగిన వారి రక్తంలో మోతాదుకు మించి ఆల్కాహాల్ ఉన్నట్టు గుర్తిస్తే వారికి వాహనాలున్నా పబ్బులు, బార్ల యజమానులు డ్రైవర్లను నియమించి మద్యం తాగిన వారిని సురక్షితంగా ఇళ్లకు పంపించాలని వివరించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపేవారు ప్రమాదాలు చేయకుండా రాత్రి 10 గంటల నుంచే ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించనున్నారు. వందకుపైగా సంచార, మారువేషాల బృందాలతోపాటు కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు మందుబాబుల వాహనాలను నిలిపి తనిఖీలు చేయనున్నారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన ప్రతి వాహనదారుడి వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుంటారు. మరుసటి రోజు ఠాణాకు వెళ్లి తీసుకోవాలి. కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించే స్టార్ హోటళ్లు, ఇతర వేదికల ప్రతినిధులు 15 రోజుల ముందు అనుమతులు తీసుకున్నారు.కొత్తసంవత్సర వేడుకల సందర్భంగా ప్రదర్శనలు, సంగీత కచేరీలు, నృత్యప్రదర్శనల్లో అసభ్యంగా దుస్తులు ధరించడం, నృత్యం చేయడం వంటివాటిని గుర్తిస్తే వెంటనే అనుమతి రద్దు చేస్తారు. ప్రత్యేక వేడుకల సందర్భంగా ఎక్కువ టిక్కెట్లు, పాసులు విక్రయించినా, మైనర్లను అనుమతించినా చర్యలు తప్పవు. ప్రవేశ, నిష్క్రమణ ద్వారాల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు వాహనాలు పార్కింగ్ చేసేందుకు సరైన స్థలాన్ని ఏర్పాటు చేయాలి. సమయం మించకుండా వేడుకలను ముగించాలి. సంగీతహోరు 45 డెసిబుల్స్‌కన్నా ఎక్కువగా ఉన్నా, బాణాసంచా వినియోగించినా బాధ్యులైన వారిని అరెస్ట్‌చేయనున్నారు. పార్టీల పేరుతో మాదకద్రవ్యాలు సరఫరాచేస్తే యజమానులపై కేసులు నమోదు చేయనున్నారు.

## పత్తిరైతులకు పరిహారం చెల్లించాలి

ఆదిలాబాద్,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): పత్తిపండించిన రైతులకు హెక్టారుకు రూ.50వేల పరిహారాన్ని చెల్లించి సంబంధిత కంపెనీ నుంచి రికవరి చేసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు ప్రభుతం ఎలాంటి భరోసా ఇవ్వడం లేదన్నారు. అలాంటి కంపెనీ పై ప్రభుత్వం కేసు పెట్టకపోవడంలో మతలబేంటని ప్రశ్నించారు. రైతులను మోసం చేసిన కంపెనీ పై పీడీ యాక్టు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.బ్యాంకర్లు రుణాల రికవరిలో రైతులను ఇబ్బందులు పెట్టవద్దన్నారు. గులాబీ పురుగు ఉధృతి, నకిలి విత్తనాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు భరోసా కల్పించేలా ప్రభుత్వం తక్షణమే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాల నుంచి ఇంత కరవు పరిస్థితి తలెత్తలేదని, ఎకరానికి ఒకటి, రెండు క్వింటాళ్ల దిగుబడి రాకపోవడంతో రైతులు అప్పుల్లో కురుకుపోయారన్నారు. అప్పులబాధ భరించలేక రైతులు తనువు చాలిస్తున్నారని అన్నారు. మరో వైపు చలితీవ్రత అధికంగా ఉన్నందున పంటలకు కాత, పూత రాని పరిస్థితి ఉన్నందున వాతావరణ ఆధారిత బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నెలకొన్న పరిస్థితి పై వ్యవసాయశాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపించాలని డిమాండ్ చేశారు. పంటనష్టపోయిన పత్తిరైతులను ఆదుకోవడంతో పాటు ఆయా పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని సిపిఐ డిమాండ్ చేసింది. రైతుల వద్ద ఉన్న సోయాబీన్‌ను కొనుగోలు చేయాలని ఆపార్టీ కార్యదర్శి ఎం.ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోయాబీన్ పూర్తిగా కొనుగోలు చేయకుండానే యార్డుల్లో కేంద్రాలను ఎత్తివేయడం విడ్డూరంగా ఉందన్నారు.

పత్తికి గిట్టుబాటు ధర లభించక ముందుగానే విక్రయించుకోగా.. ఇపుడు పత్తి ధర అమాంతంగా పెరుగుతోంద న్నారు. అదే మాదిరి రైతుల వద్ద సోయాబీన్ ఉండగా.. వాటిని కొనుగోలు చేసే ప్రభుత్వ యంత్రాంగం లేక ప్రైవేటుగా తక్కువ ధరకే విక్రయించుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు.

రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. అండగా నిలవాల్సిన ప్రభుత్వరంగ సంస్థలు రైతుల గోడును పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సోయా రైతులను ఆదుకునే దిశగా కొనుగోలు కేంద్రాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## సేంద్రియ వ్యవసాయంతో మేలు

ఆదిలాబాద్,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): సాధారణ పంటలు పండించేందుకు జైకా నిధులతో చెరువులను అభివృద్ధి చేస్తామని నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధిశాఖ అధికారులు చెప్పారు. వివిధ రకాల పంటలు పండించడంలో ఆయకట్టు రైతులకు అవగాహన కల్పించేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని అన్నారు.

రైతులు పత్తి పంట కాకుండా అంతర పంటలను సాగు చేయాలన్నారు. వాతావరణ పరిస్థితుల ఆధారంగా ఒక పంట నష్టం జరిగినా మిగతా పంటలో లాభం చేకూరుతుందని అన్నారు. పంట మార్పిడి చేయాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా భూసారం పెరుగుతుందని ఖర్చు తక్కువగా ఉంటుందన్నారు. ఆత్మ ద్వారా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసి కావాల్సిన పనిముట్లు, పరికరాలు అందజేస్తామని సూచించారు.

ఆధునిక పద్ధతులు ఉపయోగించి వ్యవసాయం చేస్తే పంటలో నష్టాలుండవని పేర్కొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో ఆంక్షలు

నిజామాబాద్,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): నూతన సంవత్సర వేడుకలను ఎలాంటి అలజడి లేకుండా శాంతియుతంగా జరుపుకుంటే అభ్యంతరం లేదని పోలీసులు ప్రకటించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తేచర్యలు తప్పవన్నారు. అలాగే నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. డిసెంబరు 31 వేడుకల సందర్భంగా కమిషనరేట్ పరిధిలో పూర్తిస్థాయి ఆంక్షలు విధించినట్లు సీపీ ప్రకటించారు. 31 సాయంత్రం నుంచి ఒకటో తేదీ తెల్లవారుజామున వరకు ఈ ఆంక్షలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. మద్యం విక్రయాలు నిర్ణీత సమయం మేరకే జరపాల్సి ఉంటుందన్నారు. అన్నిరకాల హోటళ్లు, దుకాణాలు అనుమతి ఉన్న సమయంలోపు మూసి వేయాల్సి ఉంటుందన్నారు. రాత్రి వేళల్లో మద్యం తాగి వాహనాలు నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిజామాబాద్ నగరంలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి వాహనాల తనిఖీ చేపట్టనున్నట్లు సీపీ వెల్లడించారు. శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలిగించకుండా ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగేలా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. మద్యం సేవించి ఊరేగడాలు తదితరాలు నిసేధమన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో విజయం కోసం కృషి

### -అభివృద్ది పథకాలే శరణ్యమన్న మంత్రి

నిజామాబాద్,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): సీఎం కేసీఆర్ నాయకత్వంలో, మంత్రి కేటీఆర్ సారథ్యంలో టీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తుందని మంత్రి వేముల ప్రశాంత రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వేల కోట్ల నిధులతో రాష్ట్రంలో చేస్తున్న ప్రగతే పార్టీని గెలిపిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖయమన్నారు. మునిసిపాలిటీ ఎన్నికల్లో నాయకులు మెచ్చిన వారిని కాకుండా ప్రజలు మెచ్చిన వారినే అభ్యర్థులుగా బరిలో నిలుపుతామని ఎమ్మెల్యే అన్నారు. ప్రజాహితం కోరే వారే రాజకీయాల్లో రాణిస్తారని, ప్రతి వార్డులో ప్రజల మనస్సును గెలిచిన వారినే బరిలోకి దింపుతామన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి మునిసిపాలిటీపై టీఆర్ఎస్ జెండా ఎగరవేయాలన్నారు. అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, జనవరి నెలాఖరు కల్లా వాటిని పూర్తి చేస్తామన్నారు. పట్టణాభివృద్ధిలో ఏ మాత్రం వెనుకాడకుండా ముందుకు సాగుతున్నామని, సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. పట్టణ ప్రజలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రకారం ఆలోచించి టీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు. వార్డుల రిజర్వేషన్ పూర్తయిన తర్వాత అభ్యర్థులను బరిలో నింపే సమయానికి పట్టణంలోని ప్రతి వార్డును కలియతిరుగుతామన్నారు.

## షిర్డీసాయిని దర్శించుకున్న నటుడు మహేశ్ బాబు

ముంబయి,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): టాలీవుడ్ నటుడు మహేష్ బాబు షిర్డీ సాయిబాబాను దర్శించుకున్నారు. సోమవారం తెల్లవారుజామున కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుంచి విమానంలో ముంబయికి చేరుకున్నారు. అక్కడి నుంచి వాహనంలో షిర్డీకి చేరుకున్నారు. షిర్డీలో మహేష్‌ను చూసిని అభిమానులు సెల్ఫీలు దిగారు. దీంతో పోలీసులు మహేష్ బాబుకు భద్రత చర్యలు చేపట్టారు. మహేష్ బాబు షిర్డీలో ఉన్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'సరిలేరు నీకెవ్వరు' చిత్రంలో మహేష్ బాబుకు తోడు రష్మిక మందనా నటిస్తోంది. ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. కీలక పాత్రలో విజయశాంతి, ప్రకాశ్ రాజ్, రాజేంద్రప్రసాద్ నటిస్తున్నారు. జనవరి 11న ఈ సినిమాను విడుదల చేయనున్నారు.




షిర్డీసాయిని దర్శించుకున్న నటుడు మహేశ్ బాబు

## ఆంగ్లసంవత్సరాదికి ప్రాధాన్యం లేదు

### -దేవాలయాల సందర్శనలో అర్థం లేదు

హైదరాబాద్,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): ఆంగ్ల సంవత్సరాది దేవాలయాల్లో జరుపకపోతే మత సామరస్యానికి విఘాతం కలుగుతుందని కొందరు మేధావులు వితండ, విడ్డూర వాదన చేస్తున్నారని హిందూ వాదులు మండిపడ్డారు. హిందూ దేవాలయాల్లో హిందూ ధర్మం, పంచాగం ప్రకారం పూజలు, క్రతువులు, వేడుకలు జరగాలి గానీ గ్రెగేరియన్ క్యాలండర్‌ను బట్టి కాదన్నారు. అన్ని హిందూ దేవాలయాల్లో ఆంగ్ల నూతన సంవత్సర ప్రత్యేక అలంకరణలు, ప్రత్యేక పూజలు చేయవద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ విడుదల చేసిన ఉత్తర్వులో ఏ మాత్రం తప్పు లేదు. హిందూ సాంప్రదాయం ప్రకారం 'ఉగాది' రోజున నూతన సంవత్సరం ప్రారంభం అవుతుంది.

హిందూ సాంప్రదాయం ప్రకారం ఆ రోజునే నూతన సంవత్సర పూజలు, వేడుకలు జరుపుకోవాలి. ప్రపంచీకరణ, పాశ్చాత్య సంస్కృతి ప్రభావం వలన చాలా మంది జనవరి 1న నూతన సంవత్సర వేడుకలు చేసుకుంటున్నారు. అంత మాత్రాన దేవాలయాల్లో కూడా అదే రోజు వేడుకలు చేయాలనటం అసంబద్ధం. జనవరి 1న హిందువులందరూ దేవాలయాలు సందర్శించ వచ్చని, కానీ దానిని ప్రామాణికంగా తీసుకోరాదని అన్నారు. ప్రతిరోజూ జరిగే పూజలు చేయవచ్చును. వాటిపై ఎటువంటి నిషేధం, నిబంధన లేదు.

ఇదే విధంగా ఆంగ్ల సంవత్సరాది ప్రత్యేక ప్రార్థనలు మహమ్మదీయుల ప్రార్థనా మందిరాలలో చేయాలని వారు డిమాండ్ చేయగలరా? అంత ధైర్యం వారికి కలదా? దేవాలయాల నిర్వహణ హిందూ సంప్రదాయాలు, శాస్త్రాల ప్రకారమే జరగాలి. కొంతమంది వ్యక్తిగత అభిరుచులు, అలవాట్లు, ఆలోచనల ప్రకారం జరగకూడదన్నారు.

## తాగి వాహనం నడిపితే స్వాధీనం

### -ఢిల్లీ పోలీసుల హెచ్చరిక

న్యూఢిల్లీ,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): కొత్త సంవత్సర వేడుకలతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తం అయ్యారు. అనేక ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఎక్కడా ఎలాంటి ఘటనలుజరక్కుండా చూస్తున్నారు. జోష్‌లో యూత్ జాగ్రత్తగాఉండాలని హెచ్చరిస్తున్నారు. ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడపవద్దంటూ ఢిల్లీ పోలీసులు సోషల్ మీడియాలో ప్రచారం చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడిపితే మీకు తీరని నష్టం కలుగుతుందని అందుకే కొత్త సంవత్సరం వేళ మద్యం తాగితే క్యాబ్ లో ఇంటికి వెళ్లండంటూ పోలీసులు చేస్తున్న ట్విట్టర్ ప్రచారం నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పార్టీ ఉంటే మీ కారును ఇంట్లోనే వదిలివెళ్లండి మద్యం తాగితే క్యాబ్ లో ఇంటికి వచ్చేలా ఎ÷-లాన్ చేసుకోండి అంటూ పోలీసులు ట్విట్టర్‌లో సెలవిచ్చారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని ప్రచారం చేస్తూనే మరోవైపు మద్యం తాగి వాహనాలు నడిపే మందుబాబుల భరతం పట్టేందుకు ఢిల్లీ పోలీసులు డిసెంబరు 31 అర్ధరాత్రివేళ బ్రెత్ ఎనలైజర్ పరీక్షలు జరపాలని నిర్ణయించారు.

# కాశ్మీర్‌ను వణికిస్తున్న చలి

## గడ్డకడుతున్న పరిస్థితులు

శ్రీనగర్,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): కాశ్మీర్‌లో శీతాకాల ఉష్ణోగ్రతలు గజగజ వణికిస్తున్నాయి. ఇక్కడ గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయినట్లు అధికారులు చెప్పారు. కశ్మీర్ వ్యాలీతో పాటు లడాఖ్ ప్రాంతంలో చలి తీవ్రత చంపేస్తున్నది. లేహ్ పట్టణంలో మైనస్ డిగ్రీలు నమోదు అయిందని వాతావరణశాఖ పేర్కొన్నది.

జమ్మూ కాశ్మీర్లోని దాల్ సరస్సులో కొంతభాగం పూర్తిగా గడ్డ కట్టుకుపోయింది. ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ఆదివారం శ్రీనగర్ లో ,మైనస్ 6.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. కనీస ఉష్ణోగ్రతలు ఆరు డిగ్రీలకు పడిపోవచ్చునని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే గరిష్ట ఉష్ణోగ్రత 9 డిగ్రీలు ఉండవచ్చునన్నది వారి అంచనా. పశ్చిమ హిమాలయ ప్రాంతం మీదుగా వీచే శీతల గాలులు తీవ్ర ప్రభావం చూపుతాయని అధికారులు చెబుతున్నారు. ఇక ఢిల్లీ, హర్యానా, యూపీ సహా వాయువ్య భారతంలో రానున్న రెండు మూడు రోజుల్లో వడగళ్లతో కూడిన చెదురుమదురు వర్షాలు పడవచ్చునని, తేలికపాటి మంచు తుపానులకు కూడా అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఇప్పటికే గడచిన రెండు మూడు రోజులుగా దేశంలోని అనేక ప్రాంతాలను చలి పులి గడగడలాడిస్తోంది. పొగ మంచు కప్పివేసిన కారణంగా వాహనదారులు రోడ్లు సరిగా కనబడక పట్టపగలే తమ వాహనాలకు లైట్లను ఆన్ చేసి నడపవలసి వస్తోంది. దారి సరిగా కనబడక యాక్సిడెంట్లు కూడా జరుగుతున్నాయి. కార్గిల్ పట్టణ ప్రాంతాల్లో రాత్రి పూట ఉష్ణోగ్రతలు మరీ కనిష్టానికి పడిపోయాయి.

కశ్మీర్‌లోని ఖ్వాజిగుండ్, కోకర్‌నాగ్, కుప్వారా, గుల్మార్గ్ ప్రాంతాల్లో కూడా మైనస్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఢిల్లీలోనూ చలి తీవ్రత విపరీతంగా ఉన్నది. మంచు వల్ల రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. కొన్ని రైళ్లను రద్దు చేశారు. మంచు తీవ్రత కారణంగా రోడ్లపై వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. వాహనాలు కదలలేని పరిస్తితి ఏర్పడింది. అలాగే మంచుతో విమనాలు,రైళ్ల ప్రయాణాలు మందగించాయి. మరోవైపు పొగమంచు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. దట్టంగా అలుముకున్న మంచుతో ప్రజలు, వాహనదారులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకవలు ప్రాంతాల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఓవైపు చలిగాలులు , మరోవైపు పొగమంచుతో రాజధాని అతలాకుతలమవుతోంది. మంచు కారణంగా వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వం ఇదివరకే ఆదేశాలు జారీచేసింది. వాతావరణంలో మార్పులు కారణంగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోయాయి. దట్టమైన పొగమంచు కారణంగా పలు విమానాలను అధికారులు దారిమళ్లించారు.

# ప్రజావ్యతిరేక విధానాలపై పోరు

అనంతపురం,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టేందుకు కమ్యూనిస్టులు పోరుబాటకు సిద్ధంకావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీశ్వర్ పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలపై పోరాటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. సీపీఐ ప్రజల హక్కులు, స్వేచ్ఛకోసం పోరాటం చేస్తోందన్నారు. బిజెపి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్కహామీని అమలు చేయలేదన్నారు. ప్రధాని మోదీ ఏకపక్ష నిర్ణయంతో దేశ వ్యాప్తంగా ప్రజలు కరెన్సీ కష్టాలు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఆ వర్గాలకు ఖర్చు చేయకుండా పక్కదారి పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఆందోళనలతో ప్రభుత్వం తలొగ్గి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. శ్రీశైలం జలాశయం నుంచి వీలైనన్ని అదనపు జలాలు జిల్లా ఓకు తరలించాలని డిమాండ్ చేసారు. శ్రీశైలం జలాశయం నుంచి కృష్ణా జలాలను 16 టీఎంసీలు, హెచ్చెల్సీ నుంచి పది టీఎంసీలు తెచ్చామంటూ అధికారులు చెబుతున్నా,ఈ నీటిని ఎక్కడికి ఇచ్చారంటూ ప్రశ్నించారు. జిల్లాలో ఒక ఎకరం ఆయకట్టుకు సాగునీరు ఇవ్వలేదు. తాగునీటికి ఇచ్చామంటారు. పీఏబీఆర్ కుడి కాలువకు 35 చెరువులకు ఇచ్చామని చెబుతున్నారు. ఇదంతా బోగస్ లెక్కలేనని ఆరోపించారు. పక్కా నీటి ప్రణాళిక లేకపోవడంతో నీరంతా వృథాగా వంక, వాగుల వెంట వెళ్లిపోయిందని ఆరోపించారు. మార్చి ఆఖరు దాకా కృష్ణా జలాలను తీసుకుని రావాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం సరైన వైఖరితో లేదని విమర్శించారు.

# కోడిపందాలపై సర్వత్రా చర్చ

## హైకోర్టు తీర్పుతో భవిష్యత్ ఎలా అన్న ఆసక్తి

ఏలూరు,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): కోడిపందేలు లేకుండా సంక్రాంతి సంబరాలు జరిగేదెలా అన్న చర్చసాగుతోంది. జగన్ ప్రభుత్వం దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోనుందో అన్న ఆసక్తి నెలకొంది. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అన్న చర్చ సర్వత్రా ఉంది. ఉభయగోదావరి జిల్లాల్లో ఏళ్లుగా కోడిపందేలు నిర్వహించుకోవడం సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు వీటిని నిర్వహించవద్దంటే ఎలాగని ప్రశ్నిస్తున్నారు. అయితే కోడిపందేలు సాధారణంగా వేసుకుంటే ఎవరూ కాదనరు గానీ దీని మాటున కోట్లాది రూపాయలు పందేలు కాయడం, కోళ్లకు కత్తులు కట్టడం చట్టానికి విరుద్ధమనే భావన ప్రజాసంఘాల నుంచి వినిపిస్తోంది. కోడిపందేల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని చెబుతున్నారు. పోలీసులు మాత్రం కోర్టు తీర్పును తప్పక అమలు చేస్తామని, నిరోధించి తీరుతామని చెబుతున్నారు. సంక్రాంతి పండగొస్తుందంటే చాలు ఉభయగోదావరి జిల్లాల్లో కోడిపందేల హడావుడి అంతా ఇంతా కాదు. ఏటా పోలీసులకు సైతం సవాలు విసురుతున్న కోడిపందాలు నేపథ్యంలో ఈసారి కోడిపందేల వ్యవహారం రసకందాయంలో పడింది. సంక్రాంతి సందడితోపాటు కోడిపందేల వ్యవహారం ఇప్పుడు అలజడికి కారణమవుతోంది. ప్రజాప్రతినిధులు, ఆపై ఒత్తిళ్లకు తలొగ్గుతారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే భీమవరం, ఏలూరు, నిడదవోలు, తాడేపల్లిగూడెం వంటి పట్టణాల్లో హోటల్ గదులన్నీ బుక్ అయిపోయాయి. ఆయా ప్రాంతాల్లో బరులు సిద్ధం చేసే పనిలో పడ్డారు. కొన్నిచోట్ల చిన్నచిన్న బరుల్లో కోడిపందేలు జరుగుతున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆయా కమిటీలు ఏర్పాట్లపై ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఇక కోళ్ల యజమానులు కూడా కోళ్లను బరులకు సిద్ధమయ్యేలా తీర్చిదిద్దుతున్నారు. జిల్లాలో ఏటా సంక్రాంతి పండగ వేళ కోడిపందేలు భారీ ఎత్తున సాగుతున్నాయి. ఆకివీడు మండలం ఐ-భీమవరం, మొగల్తూరు, జంగారెడ్డిగూడెం, పెదవేగి మండలంలోని పలు గ్రామాల్లో కోడి పందేలు జోరుగా సాగుతాయి. వీటిలో పాల్గొనడానికి దేశంలోని పలు ప్రాంతాల నుంచే కాక విదేశాల నుంచి కూడా పందెంరాయుళ్లు వస్తారు. ఇంతకాలం రాజకీయ జోక్యంతో ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నారు. కోడిపందేల విషయంలో అక్కడి ప్రజాప్రతినిధుల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తోంది. దీంతో వారు ప్రభుత్వ పెద్దలతోనూ మంతనాలు జరపాల్సి వస్తోంది. గతంలో కొందరు ఎంపీలు, ఎమ్మెల్యేలు బహిరంగంగానే కోడిపందేల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు. ఇంత భారీ ఎత్తున జూదం ఆడుతుండటంతో కొందరు సామాజికవేత్తలు గతంలో కోర్టుకు వెళ్లినప్పుడు కోడి పందాలు వేయరాదని ఆదేశాలు ఇచ్చినా అనుకున్నంత స్థాయిలో ఫలితంరాలేదు.

# పురపోరు ప్రచారంలో.. దూసుకెళ్తున్న గులాబీ దళం




మేడ్చల్:, డిసెంబర్ 29: పురపోరు ప్రచారంలో టీఆర్ఎస్ దూసుకెళ్తోంది. ఎమ్మెల్యే ఎన్నికలు మొదలు పంచాయతీ ఎన్నికలు, ఎంపీటీసీ ఎన్నికలు, జిల్లా పరిషత్ ఇలా ఇప్పటి వరకు జరిగిన అన్ని ఎన్నికల్లోనూ 90 శాతం స్థానాలను గెలుచుకున్న టీఆర్ఎస్ అదే స్ఫూర్తితో మున్సిపల్ పోరుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డితో పాటు జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మలిపెద్ది సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో రోజుకో కార్యక్రమంతో జిల్లా పరిధిలోని తొమ్మిది మున్సిపాలిటీల్లో, నాలుగు కార్పొరేషన్లలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సభలను నిర్వహిస్తూ ప్రతిపక్షాలకు వణుకు పుట్టిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి టీఆర్ఎస్ మరింత దూకుడు పెంచగా, జిల్లా పరిధిలోని ప్రతిపక్షాలు పత్తాలేకుండా పోయాయి. అడపాదడపా మీడియా సమావేశాలను నిర్వహించడం తప్పా మున్సిపల్ ఎన్నికలలో పెద్దగా ప్రభావం చూపే పరిస్థితిలో ప్రతిపక్షాలు లేవనే చెప్పాలి.

చుట్టేసిన గులాబీ దళం...

జిల్లా పరిధిలో మొత్తం 9మున్సిపాలిటీలు, నాలుగు కార్పొరేషన్లు ఉన్నాయి. వీటికి తొలిసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పటికే నాగారం, దమ్మాయిగూడ, ఘట్‌కేసర్, పోచారం, తూంకుంట, దుండిగల్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, మేడ్చల్ మున్సిపాలిటీలతో పాటు బోడుప్పల్, పీర్జాదీగూడ, జవహర్‌నగర్, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో పాటు యువ,మహిళా గర్జనలతో సభలను నిర్వహించి టీఆర్ఎస్ శ్రేణులలో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారు. అలాగే ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు తెలుపడంతో పాటు స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రజలకు ఓ భరోసానివ్వాలని మంత్రి మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ఆశావహులకు, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తున్నారు.

క్లీన్‌స్వీప్‌పై నజర్..

వాస్తవానికి జిల్లాలో టీఆర్ఎస్‌కు బలమైన నాయకత్వం, సైనికుల్లాంటి కార్యకర్తలున్నారు. ఈ క్రమంలో ఒక్క ఎంపీ ఎన్నికలను మినహాయిస్తే ఎమ్మెల్యే ఎన్నికల్లో క్లీన్‌స్వీప్, జడ్పీ, మండల పరిషత్ ఎన్నికల్లో 90 శాతం, పంచాయతీ ఎన్నికల్లో 95శాతం స్థానాలను టీఆర్ఎస్ అభ్యర్థులు గెలుచుకున్నారు. దీంతో మొదటి నుంచి తిరుగులేని శక్తిగా ఉన్న టీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ దిశగా పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ఇన్‌చార్జీలు నిత్యం పోటీ చేయనున్న, ఆసక్తి కనబరుస్తున్న అభ్యర్థులతో సమావేశం అవుతూ పక్కా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఇప్పటికే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులపై టీఆర్ఎస్‌లో ఓ స్పష్టత వచ్చిన నేపథ్యంలో ఆశావహులైన పోటీపై ఆసక్తి కనబరుస్తున్న టీఆర్ఎస్ నాయకులు కాలనీ సంఘాల ప్రతినిధులతో కలిసి మద్దతు కోరుతున్నారు.

# పౌరసత్వ సవరణ బిల్లుపై.. ప్రతిపక్షాలవి అనవసర రాద్ధాంతం

### - బీజేపీ ఎంపీ సోయం బాపురావు

ఆదిలాబాద్, డిసెంబర్30(ఆర్ఎన్ఎ) : పౌరసత్వ సవరణ బిల్లుపై కొన్ని పార్టీలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని బీజేపీ ఎంపీ సోయం బాపురావు మండిపడ్డారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దేశంలో ఉన్న ముస్లింలకు అన్యాయం చేసే చట్టం కాదని.. టెర్రరిస్టులకు, చొరబాటుదారులకు అందులో చోటు కల్పించలేదని వివరించారు. బిల్లును వ్యతిరేకించే వారు పాకిస్తాన్‌కు మద్దతిచ్చినట్లేనని వ్యాఖ్యానించారు. ప్రజలకు మాయామాటలు చెప్పి ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముస్లింల ఓట్లు కోసం బిల్లును టీఆర్ఎస్ వ్యతిరేకిస్తోందని ఆరోపించారు. హిందువులంతా ఒక్కటై మున్సిపల్ ఎన్నికల్లో గెలుపును మోదీకి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. పౌరసత్వ సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదు.. ఆదిలాబాద్ స్థానిక నేతలు పిచ్చివాళ్లలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డబ్బు కేంద్రానిది.. సోకులు టీఆర్ఎస్ వాళ్లదని విమర్శించారు. టీఆర్ఎస్ మాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దన్నారు. గెలిచేవారికే మున్సిపల్ టికెట్లు ఇస్తామని, పైరవీకారులకు టికెట్లు ఇచ్చేదిలేదని స్పష్టం చేశారు.

## రాజధానిపై కన్నా మాటే మామాట

### - సీఏఏపై ప్రతిపక్షాలవి అనవసరపు రాద్ధాంతం
### - తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సీఎం రమేష్

తిరుమల, డిసెంబర్30(ఆర్ఎన్ఎ) : రాజధాని అమరావతి మార్పు పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ మాటే మా మాట అని, బీజేపీ రాజ్యసభ సభ్యుడు సి.ఎం.రమేష్ స్పష్టం చేశారు. ఈ విషయంలో తానింకా అధిష్టానంతో మాట్లాడలేదని తెలిపారు. సోమవారం ఉదయం తిరుమల శ్రీవారిని రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ప్రస్తుతానికైతే మాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ రాజధాని మార్పు వ్యతిరేకిస్తూ మాట్లాడుతున్నందున మా స్పందన కూడా అదే అంటూ సమాధానం ఇచ్చారు. రాజధాని విషయం రాష్ట్ర పరిధిలో ఉంటుందని, కానీ గత ప్రభుత్వంలో కొంతభాగం పూర్తయిన రాజధానిని ఇప్పుడు మార్చటమంటే అభ్యంతకరమైన విషయమన్నారు. కేంద్ర పార్టీ అధిష్టానంతో మరోసారి మాట్లాడి పూర్తిక్లారిటీతో స్పందిస్తామని అన్నారు. ఇక సీఏఏ బిల్లు కేంద్ర ప్రభుత్వం మంచి ఉద్దేశంతోనే పెట్టిందని అన్నారు. అసలు భారతదేశంలో ఉండేవారికి సీఏఏ వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని సీఎం రమేష్ పేర్కొన్నారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లలో హిందువులు అక్కడ ఉన్నారని, వారు వేధింపులకు గురవుతున్నారని, వారు ఇండియాకు వచ్చేందుకు పౌరసత్వం కల్పించేందుకు ఈ బిల్లును తేవడం జరిగిందని అన్నారు. మిగిలిన దానికి ఈ బిల్లుకు సంబంధం లేదని పేర్కొన్నారు. విపక్షాలు అనవసరంగా ఈ బిల్లుపై రాద్ధాంతం చేస్తున్నాయని సీఎం రమేష్ అన్నారు. ప్రజల్ని తప్పుతోవ పట్టించి విధ్వంసం సృష్టిస్తున్నాయన్నారు. ఇలాంటి పనుల వల్ల కాంగ్రెస్ బలపడాలని చూడటం వారి అవివేకం అవుతుందని అన్నారు. అన్ని ప్రాంతాల ప్రజలు ఈ బిల్లును స్వాగతిస్తున్నారని, కానీ కేవలం కాంగ్రెస్, దాని అనుబంధ వామపక్షాలు మాత్రమే ఈ బిల్లుపై కావాలని రాద్ధాంతం చేసి ప్రజలను రెచ్చగొడుతున్నారని రమేష్ పేర్కొన్నారు. వారి ఆటలు సాగవని, ప్రజలంతా బీజేపీ వైపే ఉన్నారని అన్నారు.

## నేడు తిరుమలలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుమల,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీవారి ఆలయంలో మంగళవారం ఉదయం 6 నుంచి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన తర్వాత నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళాన్ని ఆలయం అంతటా చల్లుతారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. తిరుమంజనం కారణంగా అష్టదళ పాదపద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లను టీటీడీ అదనపు ఈవో ఏవీ ధర్మారెడ్డి ఆదివారం పరిశీలించారు. ప్రత్యేక క్యూలైన్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు అందేలా చూడాలని, క్యూలైన్లకు అనుబంధంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై సీవీఎస్వో, అర్బన్ ఎస్పీతో చర్చించారు.

## కేసీఆర్ ఎన్‌పీఆర్‌పై .. ఎందుకు మాట్లాడటం లేదు?

### - రాజధాని మార్చాలంటే జగన్ మళ్లీ ఎన్నికలకు వెళ్లాల్సిందే
### - జగన్, చంద్రబాబు ఇద్దరూఇద్దరే
### - సీపీఐ నేత నారాయణ

హైదరాబాద్, డిసెంబర్30(ఆర్ఎన్ఎ) : రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం సీఏఏ తీసుకొచ్చిందని సీపీఐ నేత నారాయణ విమర్శించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఎన్పీఆర్ తీసుకొచ్చారని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం విధ్వంస చర్యలకు పాల్పడుతోందన్నారు. తెలంగాణలో ఎన్‌పీఆర్ గురించి కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం సీఏఏ తీసుకొచ్చిందన్నారు. ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే ఎన్పీఆర్ తీసుకొచ్చారని నారాయణ విమర్శలు గుప్పించారు. మోదీ ప్రభుత్వం విధ్వంస చర్యలకు పాల్పడుతోందన్నారు. తెలంగాణలో ఎన్‌పీఆర్‌పై కేసీఆర్ మాట్లాడాలని, తన వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలనను పక్కన పెట్టారని, కేవలం పార్టీ బలోపేతం చేసుకోవటం, ఎన్నికల్లో గెలిచేందుకు, అనుచరులు, తన కుటుంబ సభ్యుల జేబులు నింపేందుకు తన పాలనను ఉపయోగించుకుంటున్నారని ఈ సందర్భంగా నారాయణ ఆరోపించారు. కేసీఆర్ ప్రజా సంక్షేమంపై దృష్టిపెట్టాలని అన్నారు. అదేవిధంగా ఏపీలోనూ జగన్ ఆరునెలల పాలన ప్రజల మెప్పు పొందలేక పోయిందని అన్నారు. నవ్యాంధ్ర రాజధాని అమరావతిలోనే ఉండాలని నారాయణ అన్నారు. రాజధాని మార్చాలంటే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ ఎన్నికలకు వెళ్లాల్సిందేనని ఆయన వ్యాఖ్యానించారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ క్యాపిటల్‌గా మారిందన్నారు. రాజధాని భూములకు జగన్ సెజ్‌లకు ఇచ్చేందుకు యత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. దొంగలను కాపాడటంలో వైఎస్ జగన్ - టీడీపీ అధినేత చంద్రబాబు ఇద్దరూ ఒకటేనని ఆయన విమర్శలు గుప్పించారు.

## విశాఖ మెట్రోరైల్ టెండర్ రద్దు

### - ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు
### - మరో డీపీఆర్ తయారీకై కొత్త కన్సల్టెంట్ ఏర్పాటుకు నిర్ణయం

విశాఖపట్టణం, డిసెంబర్30(ఆంఎన్ఎ) : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖకు పరిపాలనా రాజధాని తరలిస్తారనే ప్రచారం సమయంలో ఈ నిర్ణయం ఆసక్తి కరంగా మారింది. గతంలో విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుకు దాఖలైన ఏకైక ఆర్థిక బిడ్ రద్దు చేసిన ప్రభుత్వం.. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో విశాఖలో మెట్రో రైల్ ప్రాజెక్టు నిర్మాణం కోసం బిడ్ దాఖలు చేసిన ఎస్సెల్ ఇన్ ఫ్రా కన్సార్షియంను ఇప్పుడు తప్పించారు. విశాఖ పరిధిలో మొత్తం 42.55 కిలోమీటర్ల పరిధిలో మూడు కారిడార్లుగా విశాఖ మెట్రో రైల్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం భావించింది. ఫైనాన్షియల్ బిడ్ దాఖలు కావటంతో దీనిపైన ముఖ్యమంత్రి జగన్ చేసిన ధరపైన కీలక ప్రతిపాదనలు చేశారు. వాటి ఆధారంగా ఫైనాన్షియల్ బిడ్ రద్దు చేస్తూ.. తాజాగా మరో డీపీఆర్ తయారీ కోసం కొత్త కన్సల్టెంట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

గత ప్రభుత్వ హయాంలో..

రాష్ట్ర విభజన సమయంలో పునర్విభజన చట్టం మేరకు విశాఖ మెట్రో రైల్ ఏర్పాటు పైన నిర్ణయం తీసుకున్నారు. దీనికి అనుగుణంగా గత ప్రభుత్వ హాయంలో విజయవాడలో మెట్రో రైల్ కోస్ ఏర్పాటు చేసిన అమరావతి మెట్రో రైల్ సంస్థ విశాఖలోనూ మెట్రో ఏర్పాటు బాధ్యతలు తీసుకుంది. విశాఖలో మొత్తం 42.55 కిలో మీటర్ల మేర సుమారు రూ. 8300 కోట్లతో మూడు కేరిడార్లుగా ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. పీపీపీ విధానంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేయాలని నిర్ణయించారు. ఇందు కోసం వివిధ సంస్థల నుండి రూ 4200 కోట్ల రుణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసుకున్నారు. అదే విధంగా.. 83 ఎకాల ప్రభుత్వ భూమితో పాటుగా మరో 12 ఎకరాల ప్రయివేట భూమిని సేకరించే బాధ్యత విశాఖ కలెక్టర్‌కు అప్పగించారు. ఇతరత్రా మినహాయింపులు.. రాయితీలు ఇచ్చేందుకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది.

అయితే, ఇదే సమయంలో ముందుగా ఫైనాన్షియల్ బిడ్ దాఖలైంది. ఇప్పుడు దీనిని రద్దు చేస్తూ వైకాపా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విశాఖ మెట్రో ప్రాజెక్టును పీపీపీ విధానంలో చేపట్టాలని భావించారు.

ఇందు కోసం అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ ఫైనాన్షియల్ బిడ్లను ఆహ్వానించింది. ఇందు కోసం ఒకే సంస్థగా నిలిచిన ఎస్సెల్ ఇన్ ఫ్రా కన్సార్షియం మాత్రమే బిడ్ దాఖలు చేసింది. దీంతో..విశాఖ మెట్రో రైల్ పైన తాజాగా ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. అందులో ఫైనాన్షియల్ బిడ్ దాఖలు చేసిన ధరను తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి అధికారుల ద్వారా సూచన చేసారు. ఆ విధంగా ఆ సంస్థ ముందుకు రాకపోవటంతో.. ఆ బిడ్ ను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థానంలో కొత్త కన్సల్టెంట్‌ను నియమించుకొని కొత్త డిపీఆర్ సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఫైనాన్స్ బిడ్డును రద్దు చేస్తూ.. కొత్త డీపీఆర్ ను సిద్ధం చేయాలని సూచిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ పరిపాలనా రాజధాని అవుతుందనే ప్రచారం సమయంలో ఇప్పుడు ఈ నిర్ణయం ఆసక్తి కరంగా మారుతోంది.



కోదాడలో జరిగిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సదస్సులో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్వర్ రెడ్డి

### విప్లవాత్మక పథకాలకు

# తెలంగాణ పెట్టింది పేరు

■ కేసీఆర్ దార్శనికతకు నిరంతర ఉచిత విద్యుత్ ప్రామాణికత

■ ఏ ఎన్నికైనా టీఆర్ఎస్ పార్టీదే గెలుపు

■ తెలంగాణ ప్రజలు కమలనాథులను విశ్వసించరు

■ హుజూర్ నగర్ ఉపఎన్నికల ఫలితమే అందుకు నిదర్శనం

■ కాంగ్రెస్ పార్టీ సినిమా ముగింపు దశకు చేరుకుంది

■ పట్టణ ప్రజలు గులాబీ జెండాకే జై కొడుతున్నారు

**- మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో మంత్రి జగదీష్‌రెడ్డి**

సూర్యాపేట, డిసెంబర్ 30(ఆర్ఎన్ఏ) : విప్లవాత్మక పథకాలకు తెలంగాణ పెట్టింది పేరని, దేశం మొత్తం తెలంగాణవైపు చూస్తుందని, అందుకు సీఎం కేసీఆర్ అముల చేస్తున్న అద్భుత పథకాలే కారణమని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. పురపాలక సంఘం ఎన్నికల నేపథ్యంలో హుజుర్‌నగర్, కోదాడలలో ఎన్నికల సన్నాహక సంఘం సమావేశాలు హుజుర్ నగర్‌లో స్థానిక శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అధ్యక్షతన జరిగాయి. కోదాడలో స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాలకు ముఖ్య అతిథిలుగా మంత్రి జగదీష్ రరెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, టీఆర్ఎన్ పార్టీ ఎన్నికల పరిశీలకులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్ రెడ్డి పాల్గొని మాట్లాడారు... యావత్ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. 2014 తరువాత టీఆర్ఎస్ పార్టీ వరుస ఎన్నికల్లో విజయం సొంత చేసుకుందని, అభివృద్ధిని, సంక్షేమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సమానంగా పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలే కాదు ఇవ్వని వాటిని కూడా అమలు పరచిన చరిత్ర సృష్టిస్తున్నామని తెలిపారు. కళ్యాణలక్ష్మీ నుండి రైతుబంధు, రైతుభీమా పథకాలు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెటుకుని అములలోకి తెచ్చినవేనని జగదీశ్ రెడ్డి తెలిపారు. విప్లవాత్మక పథకాలకు తెలంగాణ పెట్టింది పేరని అన్నారు. యావత్ ప్రపంచంలోనే కళ్యాణాలక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టింది ఒక్క తెలంగాణా లోనేనని, మోడీ సొంత రాష్ట్రంలో గుజరాత్ లోనూ సోనియాగాంధీ సొంత రాష్ట్రం ఉత్తరప్రదేశ్ లోను అములు కానీ ఉచిత విద్యుత్ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అందిస్తున్నారని జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ జనవరి 1వ తేదీకి రాష్ట్రంలో నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించి మూడు సంవత్సరాలు పూర్తి అవుతుందని తెలిపారు. కేసీఆర్ దార్శనికతకు నిరంతర ఉచిత విద్యుత్ ప్రామాణికత అని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలతో పాటు రైతాంగానికి పెద్ద పీట వేశారని తెలిపారు. వ్యవసాయానికి పెద్ద పీట వేసింది కేసీఆరేనని, తొలకరి జల్లుతో రైతు అప్పుకు తిరుగకుండా ఉండేందుకే రైతుబందు పథకం సహజ మరణాలకు కూడా బీమా వర్తిస్తుందని నిరూపించిన మహానేత కేసీఆర్ అన్నారు.స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు ఉద్దేశించ బడిందే మిషన్ భగీరథ అని, అనుకున్న సమయానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని మిషన్ భగీరథ పథకం పూర్తి చేశారని అన్నారు. టీఆర్ఎస్ విజయం తోటే పట్టణ ప్రాంతాలలో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి జగదీష్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజలు కమలనాథులను విశ్వసించరని, హుజూర్ నగర్ ఉప ఎన్నికల ఫలితమే అందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సినిమా ముగింపు దశకు చేరుకుందని, పట్టణ ప్రజలు గులాబీ జెం డాకే జై కొడుతున్నారని జగదీష్‌రెడ్డి అన్నారు.

# 'సీఏఏ' ఏ ఒక్క భారతీయుడికి వ్యతిరేకం కాదు

■ పాక్, బంగ్లాదేశ్‌లోని మైనార్టీల రక్షణకోసమే చట్టం తెచ్చాం

■ స్వదేశీ, విదేశీ శక్తులు కలిసి మోదీ ప్రభుత్వంపై కుట్ర చేస్తున్నాయి

■ నిరసనలు చేసినా, రెచ్చగొట్టినా వెనక్కు తగ్గం

■ సీఏఏ, ఎన్ఆర్సీపై అవగాహన సమావేశంలో మంత్రి కిషన్‌రెడ్డి

■ కేసీఆర్ సీఏఏని ఎందుకు వ్యతిరేకించారో చెప్పాలి

■ ఓవైసీ ఒత్తిడికి కేసీఆర్ లొంగిపోయాడు

**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్**

హైదరాబాద్, డిసెంబర్30(ఆర్ఎన్ఏ) : ఉమ్మడి పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) ఏ ఒక్క భారతీయుడికీ వ్యతిరేకంగా లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఏఏ, ఎన్ఆర్సీపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సోమవారం ఇందిరాపార్కు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌తో కలిసి కిషన్‌రెడ్డి, ఇతర బీజేపీ నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్ని నిరసనలు చేసినా, ఎంత రెచ్చగొట్టినా సీఏఏను అములు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఆర్థిక రంగంలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని చెప్పారు.

స్వదేశీ శక్తులు, విదేశీ శక్తులు కలిసి మోదీ ప్రభుత్వంపై కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లో కొంతమంది విధ్వంసకారులు పోలీసులపై దాడులకు పాల్పడిన విషయాన్ని గుర్తు చేస్తూ.. పోలీసులకు రాజకీయాలతో సంబంధం లేదన్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం తగదని హెచ్చరించారు.

పాక్, బంగ్లాదేశ్‌లో ఉన్న మైనార్టీల రక్షణకోసం చట్టం తీసుకొచ్చామని అన్నారు. పాక్, బంగ్లాను ఇస్లామిక్ దేశాలుగా మార్చారని, పాకిస్థాన్‌లో మైనార్టీలు మూడు శాతానికి పడిపోయారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. పాక్‌లో మైనార్టీలంతా ఏమయ్యారని ఆయన ప్రశ్నించారు. చాలా మందిని హత్య చేశారని, అలాంటి వారిని ఆదుకోవడానికే మన్మోహన్‌సింగ్ హయాంలో చట్టం తేవడానికి యత్నించారని అన్నారు. కానీ కార్యరూపం దాల్చలేదని అన్నారు. భాజపా ప్రభుత్వం 2015లోనే ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని, కానీ, రాజ్యసభలో మెజార్టీ లేని కారణంగా అప్పుడు ఆమోదం పొందలేకపోయిందని కిషన్‌రెడ్డి అన్నారు.

### కేసీఆర్ సీఏఏని ఎందుకు వ్యతిరేకించారో చెప్పాలి - లక్ష్మణ్

ముఖ్యమంత్రి కేసీఆర్ సీఏఏని ఎందుకు వ్యతిరేకించారో చెప్పాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఏ కారణంతో సీఏఏలో ముస్లిం పదం చేర్చాలని.. అడుగుతున్నారో సీఎం సమాధానం చెప్పాలన్నారు. ఒవైసీ ఒత్తిడికి కేసీఆర్ లొంగిపోయారని విమర్శించారు. జాతి వ్యతిరేక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాక్‌కు వంతపాడేలా ఎంఐఎం వ్యాఖ్యలు ఉన్నాయని, సీఏఏపై ఎంఐఎం ఏకాకిగా మారిందన్నారు. ఎంఐఎం సభలకు మంత్రులు హాజరవటం సిగ్గుచేటని లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ దూకుడు తట్టుకోలేక పౌరసత్వ సవరణ చట్టంపై కొన్ని పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని లక్ష్మణ్ మండిపడ్డారు. పౌరసత్వ సవరణ చట్టం పార్లమెంట్ ఆమోదం పొందడంతో.. పలు రాజకీయ పార్టీలకు వేరే అంశాలు లేకపోవడంతో అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. కొన్ని పార్టీలు సీఏఏకు మతం రంగు పులిమి.. ఆ మంటల్లో చలి కాచుకోవాలని చూస్తున్నాయని మండిపడ్డారు. ఇది భారత పౌరులకు సంబంధించిన చట్టం కాదని అన్నారు. నాడు జిన్నా మెప్పు కోసం కాంగ్రెస్ తలొగ్గిందని లక్ష్మణ్ విమర్శించారు. ఆ రోజు కాంగ్రెస్ అలా చేయకపోతే.. నేడు ఈ చట్టం చేసే అవసరమే వచ్చేది కాదని చెప్పారు. గతంలో పాకిస్థాన్‌లో 23 శాతం ఉన్న హిందువులు.. నేడు మూడు శాతానికి పరిమితమయ్యారని గుర్తుచేశారు. మోదీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఏఏపై విష బీజాలు నాటే వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

### దేశ భక్తులు ఈ బిల్లు సమర్థించండి - రాజా సింగ్

బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. నేడు దేశ భక్తులకు, దేశ ద్రోహులకు మధ్య సంఘర్షణ జరుగుతోంది. మేము ప్రధాని మోదీ ఏది చెబితే అది చేస్తామని అన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్తామని, దేశ ద్రోహులను దేశం నుంచి వెళ్లగొడతామని అన్నారు. రెండోసారి ప్రధాని అయ్యాక మోదీ ఆర్టికల్ 370ని రద్దుచేసి కశ్మీర్, దేశాన్ని కాపాడారని, ట్రిపుల్ తలాక్ రద్దు చేసి ముస్లిం మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడారని అన్నారు. కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ప్రజలను కావాలనే తప్పుదోవ పట్టిస్తున్నాయని, భారతదేశంలోని ముస్లింలు ఇక్కడే ఉంటారని అన్నారు. ఇతర దేశాల్లో నివసించే భారతీయులను మన దేశానికి తీసుకురావాలని మోదీ సంకల్పించారని, దేశ భక్తులు సీఏఏను సమర్థించాలని రాజాసింగ్ పిలుపునిచ్చారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో పాల్గొన్న ఆయాచితం శ్రీధర్

హైదరాబాద్, డిసెంబర్ 30:గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్ మూడు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకంలో రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ దేశ వ్యాప్తంగా బృహత్తర కార్యక్రమం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మొదలు పెట్టిన తరుణంలో ఇప్పటికే నాలుగు కోట్ల వరకు మొక్కలు నాటడం చాలా సంతోషంగా ఉంది.

మొక్కలు లేనిదే మానవజాతి మనుగడ లేదని, మొక్కలు నాటడమే కాకుండా పెంచడం కూడ ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలి పిలుపునిచ్చారు. హరిత తెలంగాణ కొసం అందరం భాగస్వాములం కావాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా ఎం.పి జోగినపల్లి సంతోష్ కుమార్ విసిరిన గ్రీన్ ఛాలెంజ్ ను స్వీకరిస్తూ అఫ్జల్ గంజ్ లోని తెలంగాణ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం ఆవరణంలో మూడు మొక్కలు నాటారు.

నా తరపున మరో ముగ్గురికి 1. ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజ్ వైస్ ఛాన్సలర్ సురేష్ 2.ఉన్నత విద్యా మండలి చైర్మన్ పాపిరెడ్డి 3. రాష్ట్రంలోని 33 జిల్లాల గ్రంథాలయ అధ్యక్షులకు ఈ గ్రీన్ ఛాలెంజ్ ఇస్తున్నానని వారు మొక్కలు నాటాలని వారు కూడా మరో ముగ్గురు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ విసరాలని కోరుతున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో


గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో.ఫౌండర్ రాఘవ, ప్రతినిధి కిషోర్ గౌడ్, గ్రంథాలయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహులు, రిజిస్టర్ ఆఫ్ డీడీ వెంకటేశ్వరరావు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇంటికి గుర్తు తెలియని వ్యక్తుల నిప్పు

### పక్కింటి వారి సాయంతో బయటపడ్డ కుటుంబం

చెన్నై,డిసెంబర్30(ఆర్ఎన్ఏ): తమిళనాడులోని పొరిఖిలూర్ ప్రాంతంలో అర్ధ రాత్రి ఓ కుటుంబం గాఢ నిద్రలో ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు ఆ ఇంటికి బయట వైపు గడియ పెట్టి కిటికీలో నుంచి బాణాసంచా విసిరి కిరోసిన్ పోసి నిప్పంటించారు. స్థానికుల సహాయంతో వారు ఇంటి నుంచి బయటకు వచ్చారు. పల్లిక్కడ్ వీధిలో కన్నబిరన్ (55) అనే వ్యక్తి తన భార్య కస్తూరి, పిల్లల మనివన్నమ్, సంజయ్‌తో కలిసి జీవిస్తున్నాడు. ఆదివారం అర్ధరాత్రి 1.30 సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి బయటంగా లాక్ చేసి అనంతరం ఇంటి లోపలికి బాణాసంచా విసిరి, కిరోసిన్ పోసి తగలబెట్టారు. మంటలు సెకన్ల వ్యవధిలో వ్యాపించడంతో కుటుంబ సభ్యులు బయటకు వెళ్లడానికి ప్రయత్నించారు. డోర్ లాక్ కావడంతో కేకలు వేయడంతో స్థానికులు ఘటనా స్థలానికి చేరుకొని డోర్ లాక్ తీసి కుటుంబ సభ్యులను రక్షించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని శంకర్ నగర్ పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో రెండు ద్విచక్రవాహనాలు పాక్షికంగా కాలిపోయాయి.

## రైతుపై ఎలుగుబంటి దాడి

నల్గొండ,డిసెంబర్30(ఆర్ఎన్ఏ): జిల్లాలోని చందంపేట్ మండలం పొగిళ్లకు చెందిన ఓ రైతుపై ఎలుగుబంటి దాడి చేసింది. ఆదివారం రాత్రి ఓ ఎలుగుబంటి.. రైతుపై దాడి చేసింది. అనుకోకుండా జరిగిన ఈ పరిణామంపై ఆయన ఒక్కసారిగా బిత్తరపోయారు. అప్రమత్తమై, వెంటనే ఎలుగుబంటి నుంచి తప్పించుకొని ఊర్లోకి చేరుకున్నాడు. ఈ దాడిలో రైతుకు తీవ్ర గాయాలయ్యాయి. కాళ్లు, చేతులు, ముఖం, తలపై ఎలుగుబంటి.. రైతును గాయపర్చింది. పరిస్థితిని గమనించిన కుటుంబసభ్యులు అతడిని ఆస్పత్రికి తీసుకెళ్లగా.. వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

## ఎస్‌బీఐ న్యూ ఇయర్ ఆఫర్.. గృహ రుణాలపై తగ్గనున్న వడ్డీ రేట్లు..

న్యూఢిల్లీ,డిసెంబర్ 30: దేశంలోనే అతి పెద్ద బ్యాంకింగ్ సంస్థ ఎస్‌బీఐ తన కస్టమర్లకు నూతన సంవత్సర కానుకను ప్రకటించింది. జనవరి 1వ తేదీ నుంచి గృహ రుణ వడ్డీలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఇప్పటికే ఎస్‌బీఐ హోం లోన్స్‌ను తీసుకున్న వారు చెల్లిస్తున్న వడ్డీ 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గనుంది. ఇప్పటి వరకు 8.05 శాతంగా ఉన్న ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ బేస్ట్ రేట్‌ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించినట్లు ప్రకటించింది. దీంతో ఆ రేట్ 7.80 శాతం కానుంది. ఈ క్రమంలో 25 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లు తగ్గనున్నాయి. ఇక ఈ వడ్డీ రేట్ల తగ్గింపు జనవరి 1వ తేదీ నుంచి అములులోకి వస్తుందని ఎస్‌బీఐ తెలిపింది. ఈ క్రమంలో ఇప్పటికే గృహ రుణాలకు కస్టమర్లు చెల్లిస్తున్న వడ్డీ తగ్గనుంది. కాగా గతంలో కొత్త హోం లోన్ కస్టమర్లకు 8.15 శాతం నుంచి 7.9 శాతానికి వడ్డీ రేటును ఎస్‌బీఐ తగ్గించిన విషయం విదితమే. ఇక ఇప్పుడు ఎస్‌బీఐ తీసుకున్న మరో నిర్ణయంతో ఇప్పటికే హోం లోన్లు తీసుకున్న కస్టమర్లకు కూడా ప్రయోజనం కలగనుంది.

## బాలికలను చదివించండి: సైబరాబాద్ సీపీ సజ్జనార్

సైబరాబాద్, డిసెంబర్ 30:: బాలికలను వెట్టిచాకిరికి దూరంగా.. వారి భవిష్యత్ బాగు పడేందుకు వారిని చదివించాలని సైబరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. బాలబాలికల అక్రమ రవాణ, వెట్టిచాకిరీ, బాల్య వివాహాల నిర్మూలన, చదువుకునేందుకు ప్రోత్సహిం చడం వంటి అంశాలపై శ్రామిక వికాస కేంద్రం, గర్ల్స్ అడ్వోకేసీ సంయుక్తంగా రూపొందించిన పోస్టర్‌ను సైబరాబాద్ సీపీ ఆదివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పోస్టర్లను సైబరాబాద్ పరిధిలోని అన్ని పోలీసుస్టేషన్ లలో ఏర్పాటు చేయాలని సూచించారు. బాలబాలికల సంరక్షణను అందరూ బాధ్యతగా భావించాలన్నారు. పోటీ ప్రపంచంలో బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో షీటీమ్స్ డీసీపీ అనసూయ, అదనపు డీసీపీ ఇందిర, స్పెషల్ బ్రాంచి అదనపు డీసీపీ మొయినుద్దీన్, ఎస్వీకే, జీఏఏ సంస్థ ప్రతినిధులు అనురాధ, మందాకిని పాల్గొన్నారు.

### వారికి న్యూ ఇయర్ అంటే ఉగాది లాంటిదే

# అర్ధరాత్రి వేడుకల జోలికి వారు వెళ్లరు

న్యూఢిల్లీ,డిసెంబర్30(ఆర్ఎన్ఏ): మనం కొత్త సంవత్సరంగా ఉగాదిని జరుపుకుంటున్నట్లుగానే చాలా దేవాలు వాటి కాలమానం ప్రకారం ఉగాది లాంటి కొత్త సంవత్సర వేడుకలను జరుపుకుంటున్నారు. గ్రెగేరియన్ క్యాలెండర్ ప్రకారం జనవరి 1ని వారు నూతన సంవత్సరంగా అంగీకరించరు.

నూతన సంవత్సరంలోకి అడుగిడబోతున్న తరుణంలో ఆనేక దేశాలు 31 రాత్రి నుంచి వేడుకలకు సిద్ధం అవుతున్నా కొన్ని దేశాల్లో అలాంటి వాసనలే కనిపించవు. 2020 జనవరి 1 ఆరంభాన్ని ఘనంగా నిర్వహించుకునేందుకు జనమంతా ఉవ్విళ్లూరుతున్నారు. అయితే కొన్ని దేశాల్లో జనవరి 1 సంవత్సర ఆరంభంకాదు. జపాన్‌లో గతంలో జనవరి 20, ఫిబ్రవరి 19 తేదీల మధ్య నూతన సంవత్సరాన్ని నిర్వహించుకునేవారు. దీనినివారు 'యాబురీ' అని అంటారు. ప్రస్తుతం జపాన్ ప్రజలు జనవరి 3న నూతన సంవత్సరాన్ని జరుపుకుంటున్నారు. థాయ్‌ల్యాండ్‌లో నూతన సంవత్సరాన్ని ఏప్రిల్ 13 నుంచి 15 వరకూ జరుపుకుంటారు. దీనిని వీరు 'తిజాన్' అని కూడా పిలుస్తారు. ఈ సమయంలో వారు ఎంతో వేడుకగా నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతారు. ఇక ఇరాన్ విషయానికొస్తే సూర్యుడు మేషరాశిలోకి ప్రవేశించినప్పుడు నూతన సంవత్సరాన్నిచేసుకుంటారు. వీరు పురాతన కాలం నుంచి ఇదే విధానాన్ని అవలంబిస్తున్నారు. మయన్మార్‌లో కూడా ఏప్రిల్ 13 నుంచి 15 వరకూ కొత్త సంవత్సర వేడుకలను చేసుకుంటారు. దీనిని వీరు 'తిజాన్' అని అంటారు. మనం కూడా ఉగాదిని కొత్త సంవత్సరంగా గుర్తిస్తాం.

# పల్లె ప్రగతితో గ్రామాలు బాగు పడ్డాయి...




ములుగు, డిసెంబర్ 30:రెండో విడత పల్లె ప్రగతి కార్యక్రమం జనవరి 2వ తేదీ నుంచి నిర్వహించనున్న సందర్భంగా ఈ రోజు ములుగు జిల్లాలో ఏర్పాటు చేసిన పల్లె ప్రగతి అవగాహన సదస్సులో మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వచ్చే నిధులు తగ్గించి నేడు గ్రామ పంచాయితీలు బాగు చేయాలని నెలకు 339 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తున్నారు. ఇలా దేశంలో ఎక్కడా లేదు. గ్రామాల్లో ఉన్న సమస్యలు అక్కడి ప్రజా ప్రతినిధులు సమీక్ష చేసుకొని పల్లె ప్రగతిని సద్వినియోగం చేసుకోవాలి.

పల్లెల్లో ఎలాంటి కొరత ఉండవద్దని సీఎం కేసీఆర్ వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులు, నర్సరీలు కచ్చితంగా ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. ములుగు జిల్లాలో ఎక్కువగా ఏజెన్సీ ప్రాంతాలు ఉంటాయి కాబట్టి అనేక విష జ్వరాలతో ఇబ్బంది పడుతు న్నందున వాటిని నివారించేందుకు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. దీని కోసం డంపింగ్ యార్డులు వాడుకోవాలి. ఫారెస్ట్ భూముల ఇబ్బందులు నా దృష్టికి వచ్చాయి. వీటిని పరిష్కరించాలని కలెక్టర్, పి. సి.సి.ఎఫ్ తో మాట్లాడాం. రెండున్నర ఎకరాల భూమిని వైకుంఠ దామాలు, డంపింగ్ యార్డుల కోసం కేటాయించాలని అడగడం జరిగింది. త్వరలోనే దీని కోసం భూములను కేటాయిస్తారు.

పల్లె ప్రగతి ద్వారా గ్రామాలు బాగు పడ్డాయి. దీర్ఘ కాలంగా ఉన్న సమస్యలు దీనితో తీరుతున్నాయి. ములుగు పల్లె ప్రగతి కార్యక్రమం నిర్వహణలో 4వ స్థానంలో ఉండడం అభినందనీయం. సీఎం కేసీఆర్ అత్యంత ఇష్టమైన కార్యక్రమం ఇది. దీనిని ఆయనే స్వయంగా రూపొందించారు. కేసీఆర్ మొదటిసారి సీఎం అయినపుడు గంగదేవిపల్లె వెళ్లి అక్కడ ఆదర్శ గ్రామం కోసం ఏం చేస్తున్నారో స్వయంగా చూశారు. ఆ పల్లెల్లో గ్రామ ప్రజలు కలిసికట్టుగా ఉద్యమ స్ఫూర్తితో గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నారు. నాడు గాంధీ మహాత్ములు కలలు కన్న గ్రామ స్వరాజ్యం నేడు పల్లె ప్రగతి ద్వారా తీసుకు రావడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముజెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, వైస్ చైర్మన్ నాగజ్యోతి, జెడ్పీ సీఈఓ పారిజాతం, స్థానిక నేతలు, అధికారులు పాల్గన్నారు.

### దేశానికే ఆదర్శంగా..

# తెలంగాణ వ్యవసాయం

**- అయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం అందిస్తాం**

**-240 మండలాల్లో పంటసాగుకు అనుకూలమని కేంద్రం తేల్చింది**

**- పంటల కాలనీల ఏర్పాటుపై అధ్యాయనం చేస్తున్నాం**

**- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**

హైదరాబాద్, డిసెంబర్30(ఆర్ఎన్ఏ) : వ్యవసాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో ఉందని, ఇదంతా సీఎం కేసీఆర్ రైతులకు అందిస్తున్న సహకారమే కారణమని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం హాకా భవనంలో మంత్రి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని, రైతుల ఆర్థికాభివృద్ధికోసం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు, ప్రోత్సాహకాలు అందించి వారిని సాగులో మరింత బలోపేతం చేస్తున్నారని మంత్రి తెలిపారు. వ్యవసాయంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని అన్నారు. 2020 సంవత్సరంలో అయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం అందించనున్నామని తెలిపారు. 240మండలాల్లో అయిల్‌పామ్ సాగుకు అనుకూలమైనవని కేంద్రం తేల్చిందని, 7లక్షల ఎకరాల విస్తీర్ణంలో అయిల్‌పామ్ సాగుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్రంలో 40 వరకు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ యూనివర్సిటీకి అనుబంధంగా రెండు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సెస్ ఉన్నాయని మంత్రి తెలిపారు. ఇంట్లో కుండీల్లోనే కూరగాయలు పండించే పరిజ్ఞానాన్ని ములుగు, జీడిమెట్లలో అభివృద్ధి చేశారని మంత్రి తెలిపారు. వాటిని సందర్శించి మనకు అవసరమైన కూరగాయలను మన ఇంటి పరిసరాల్లో ఎలా పండించుకోవాలో తెలుసుకోవచ్చునని అన్నారు. ఒక ఇంటికి అవసరమైన కూరగాయలు ఇంట్లోనే పండించుకోవచ్చునని అన్నారు. పంటల కాలనీల ఏర్పాటుపై అధ్యాయనం చేస్తున్నామని మంత్రి తెలిపారు. అవగాహన లేక మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వినియోగిస్తున్నారని, అధిక రసాయనాల వినియోగం వల్ల దిగుబడి తగ్గడంతో పాటు నేల నిస్సారం అవుతుందని మంత్రి పేర్కొన్నారు. అధికారులు భూసార పరీక్షలపై రైతులకు అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.

# అధికార పార్టీకి ఈసీ తొత్తుగా మారింది

**- పౌరసత్వ సవరణ చట్టంపై కేసీఆర్ వైఖరి తెలియజేయాలి**

**- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

వరంగల్, డిసెంబర్30(ఆర్ఎన్ఏ) : ఎన్నికల కమిషన్ అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈసీ తీరును తప్పుబట్టారు.

అధికార పార్టీకి అనుకూల ంగా ఈసీ వ్యవహరిస్తోందని అర్థమవుతుం దని, రిజర్వేషన్లు తెలపకుండానే షెడ్యూల్ విడుదల చేయటం సరికాదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేయమని స్పష్టం చేశారు. కమ్యూనిస్టు పార్టీలతో కలిసి పోటీ చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. పౌరసత్వం సవరణ చట్టంపై రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంభిస్తోందని, దీనిపై సీఎం కేసీఆర్ తన వైఖరి స్పష్టం చేయాలని ఆయ న డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్రంలో మోదీతో చీకటి ఒప్పందాన్ని కొనసాగిస్తూ, రాష్ట్రంలో ఎంఐఎంకు జం కుతూ.. పాలన సాగిస్తున్నారన్నారని తమ్మినేని వీరభద్రం విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు ప్రకటించక ముందే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 8వ తేదీన సార్వత్రిక సమ్మెకు అన్ని వర్గాలు కలిసి రావాలని తమ్మినేని పిలుపు ఇచ్చారు

## భద్రతా నియమావళి ఉల్లంఘించిన ప్రియాంకా : సీఆర్‌పీఎఫ్

హైదరాబాద్, డిసెంబర్ 30: లక్నోలో స్కూటర్‌పై ప్రియాంకా గాంధీ వెళ్లిన ఘటనపై సీఆర్‌పీఎఫ్ ప్రకటన చేసింది. ప్రియాంకా గాంధీ పర్యటనలో ఎటువంటి సెక్యూర్టీ ఉల్లంఘన జరగలేదని సీఆర్‌పీఎఫ్ చెప్పింది. స్కూటర్‌పై వెనక సీటులో కూర్చుని ప్రియాంకా వెళ్లిందని, ఆమె భద్రతా నియమావళిని ఉల్లంఘించినట్లు అధికారులు చెప్పారు. ప్రస్తుతం ప్రియాంకాకు జెడ్ ప్లస్ భద్రత కల్పిస్తున్నారు. అయితే ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే కాంగ్రెస్ నేత ట్రిప్‌కు వెళ్లారని, అందువల్లే ముందస్తు చెకింగ్ జరగలేదని సీఆర్‌పీఎఫ్ తన ప్రకటనలో చెప్పింది. టూర్ సమయంలో ప్రియాంకా నాన్ బుల్లెట్ రెసిస్టాంట్ వెహికిల్‌ను వాడారని, అది కూడా భద్రతా అధికారి లేకుండానే వెళ్లారని సీఆర్‌పీఎఫ్ వెల్లడించింది. పిలియన్ రైడర్ రూపంలో ప్రియాంకా వెళ్లినట్లు చెప్పారు.

## నాటు బాంబు పేలి ఒకరు మృతి, మరొకరికి గాయాలు

ఆదిలాబాద్, డిసెంబర్ 30: జిల్లాలోని ఉట్నూర్ క్రాస్‌రోడ్డులో నాటు బాంబు పేలుడు సంభవించింది. బైక్‌పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులు నాటు బాంబులు తీసుకుని వెళుతుండగా అవి పేలిపోయాయి. ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వీరిద్దరూ మహారాష్ట్రకు చెందిన యావత్మాల్ జిల్లా అర్లీ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. వారి స్వస్థలం నుంచి ఉట్నూర్ మండలం గాదిగూడకు వెళ్తుండగా ఘటన చోటు చేసుకుంది. బాంబు పేలుడు తీవ్రతకు మృతుడి శరీరభాగాలు చెల్లాచెదరుగా రోడ్డుమీద పడిపోయాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నాలుగు పేలని బాంబులను స్వాధీనం చేసుకుని, క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. పందులను వేటాడేందుకు ఈ బాంబులు తరలిస్తున్నట్లు సమాచారం.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.